# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 25, జూన్ 2023 16 పేజీలు


## తెచ్చుకున్న తెలంగాణలో ఇప్పటికే 10ఏళ్ల వృధా అయిపోయింది

**మనం తెలంగాణ ఆశయాలుసాధించుకోవాలంటే ఈ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి: భట్టి**



కేతేపల్లి, ప్రభాతవార్త: నకిరేకల్ నియోజకవర్గం కేతేపల్లి మండలంలో భట్టి విక్రమార్క చేస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పాల్గొన్నారు. సీఎల్పి నాయకులు మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కేతేపల్లి మండలం కొప్పోలు గ్రామం నుండి భీమారం గ్రామం వరకు పాదయాత్రలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో

2లో...




## అత్యాధునిక హంగులతో గిరిజన గురుకులం

- ప్రారంభానికి సిద్దమైన భవనం
- రూ. 4.20 కోట్లతో నిర్మాణం
- మంత్రి చొరవతో అదనంగా రూ. 5 కోట్లు మంజూరు
- త్వరలో భవనాన్ని ప్రారంభించనున్న మంత్రులు సత్యవతి రాథోడ్, జగదీశ్వర్‌రెడ్డి
- సూర్యాపేటకు బిసి డిగ్రీ గురకుల కళాశాల మంజూరు

ప్రభాతవార్త, సూర్యాపేట : రాష్ట్రంలో గురుకుల పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది. పేద విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలల మంజూరు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ వాటి అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుంది. గురుకులాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉచితంగా ప్రభుత్వం కల్పించడం, నాణ్యమైన విద్యనందించడంతో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. గురుకులాలు సత్ఫలితాలను ఇవ్వడంతో ప్రతి ఏటా గురుకుల పాఠశాలలు, కళాశాలలను ప్రభుత్వం మంజూరు చేస్తూ వాటి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారిస్తుంది.చీ గురుకులాల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఎంతో మంది ఉన్నత స్థాయికి

## ఇంటి దొంగ ...!

- తమ్ముడి కొడుకే దొంగోడు అయ్యాడు ...
- రూ.60లక్షలు కాజేయాలని చూసిన వైనం
- అంతలోనే పోలీసులకు దొరికిన ప్రబుద్ధుడు..




బొమ్మలరామారం, ప్రభాతవార్త : ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టుకోలేడేమో అని అనుకున్నాడో ఏమో మరి .. ఏకంగా పెద్దనాన్న ఇంట్లో రూ.60లక్షలు కాజేయాలని చూశాడు .. అంతలోనే పోలీసులకు దొరికాడు ఓ ప్రబుద్ధుడు. పోలీసులు ఇచ్చిన సమాచారం మండలం మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ధీరావత్ భిక్షాల నాయక్ రెండు నెలల క్రితం భూమి అమ్మగా వచ్చిన పైసలను బిడ్డ పెళ్ళికి కొన్ని ఖర్చు చేయగా రూ.60లక్షలను తన ఇంటోనే సజ్జపై పెట్టుకుని నిత్యం భార్యభర్తలు కాపు కాసుకుంటున్నారు. అది అణువుగా చూసిన వారి తమ్ముడు కొడుకు ధిరవత్ వినోద్ వారిని నమ్మించి పనిలో

2లో...



## రూ.లక్ష ఆర్థికసాయం
## దరఖాస్తుల పరిశీలన ప్రారంభం

ప్రభాతవార్త-నల్లగొండ

బిసి సామాజిక వర్గంలోని 14 కులవృత్తులతోపాటు ఎంబిసిలకు ప్రభుత్వం రూ.లక్షల ఆర్థిక సాయం చేసేందుకు దరఖాస్తులు స్వీకరించింది. ఈనెల 23న ఎంపిడిఓల ఆధ్వర్యంలో ప్రారంభమైన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ 26వరకు కొనసాగనుంది. తదనంతరం కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. ఇందుకు అవసరమైన కార్యాచరణను రూపొందించిన జిల్లా యంత్రాంగం దరఖాస్తులను నిర్ధేశిత లాగిన్ ద్వారా ఎంపిడిఓలకు చేరవేసింది.

2లో...

## తుంగతుర్తికి బస్సులు ఏవి?

- ఒక్కటే బస్సు నాలుగు ట్రిప్పులు కొడుతున్న వైనం
- విజ్ఞప్తులు చేసిన పట్టించుకోని ఆర్టీసి అధికారులు
- ఆందోళనలో ప్రయాణికులు ఉద్యోగులు

16లో...

# అత్యాధునిక హంగులతో గిరిజన గురుకులం

మొదటి పేజీ తరువాయి

ఎదిగారు. అనుకున్న లక్ష్యాలు సాధించారు. ఈ క్రమంలోనే సూర్యాపేట జిల్లా కేంద్రంలో అత్యాధునిక హంగులతో గిరిజన గురుకుల పాఠశాల భవనాన్ని నిర్మించి ప్రారంభానికి సిద్ధం చేస్తున్నారు. మూడున్నర ఎకరాల స్థలంలో సూర్యాపేట - ఖమ్మం జాతీయ రహదారి పక్కన ఐలాపురం వద్ద భవనాన్ని నిర్మించారు. ముందుగా ప్రభుత్వం రూ. 4.20 కోట్లు మంజూరు చేసింది. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి మరో రూ. 5 కోట్లు అదనంగా మంజూరు చేయించారు. దీంతో అన్ని సౌకర్యాలు పాఠశాల భవనంలో కల్పించే అవకాశం కలిగింది. ఈ భవనం కార్పోరేట్ పాఠశాలల భవనాలను తలదన్నేలా అత్యాధునిక హంగులతో నిర్మించారు. గతంలో పాఠశాలల భవనాలు పెచ్చులూడి శిథిలావస్థలో ఉండి సరిపడా ఫర్నిచర్, మరుగుదొడ్లు లేక ప్రహారీగోడలు నిర్మించక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావం అనంతరం సర్కారు బడులకు మహర్ధశ కలిగింది. వాటి రూపురేఖలు మారాయి. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ గురుకుల పాఠశాలలు కూడా ముందు వరుసలో నిలిచాయి. సన్న బియ్యంతో పాటు శాఖాహార, మాంసాహారంతో కూడిన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందిస్తున్నారు. సూర్యాపేట సమీపంలో ఐలాపురం వద్ద నిర్మించిన గిరిజన గురుకుల పాఠశాల భవనంలో ఒక్కో ఫ్లోర్‌ను 7200 చదరపు అడుగుల చొప్పున 28,800 చదరపు అడుగుల విస్తీర్ణంలో 28 తరగతి గదులు నిర్మించారు. 640 మంది విద్యార్థులు చదువుకునేందుకు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. సువిశాలమైన క్రీడా స్థలం, సైన్స్ ల్యాబ్, 60 వేల లీటర్ల సామర్థ్యం గల మంచి నీటి ట్యాంకు, డైనింగ్ హాల్, డార్మిటరీ, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు కల్పించారు. ఈ పాఠశాల భవనం చివ్వెంల మండలానికి ఓ ఐకాన్‌లా కనిపిస్తుంది. ఈ నెల 23న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి పాఠశాల భవనాన్ని పరిశీలించారు. ఫెన్సింగ్ నిర్మాణం, డైనింగ్ హాల్ నిర్మాణంలో మార్పులు చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారి నుండి స్కూల్‌కు వెళ్లే దారిని ఆధునీకీకరించేందుకు పనులు వేగవంతం చేయాలన్నారు. త్వరలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డిలు భవనాన్ని ప్రారంభించనున్నారు. పాఠశాలలో మేజర్ నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. చిన్న చిన్న పనులు మాత్రమే ఉండడంతో వాటిని




సాధ్యమైనంత తొందరలో పూర్తిగావించి ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. గురుకుల పాఠశాలలు లక్షలాది మంది పేద విద్యార్థులకు ఒక వరంగా చెప్పవచ్చు. ఎంతో మంది పేద తల్లిదండ్రులు తమ పిల్లలకు కార్పోరేట్ విద్యను చెప్పించే సోమ్థత లేక భాదపడుతున్నారు. కానీ గురుకుల పాఠశాలలు మాత్రం పేద విద్యార్థులకు ఎంతో ప్రయోజనాన్ని కల్పిస్తున్నాయి. ఇదిలా ఉండగా ప్రభుత్వం ఈ నెల 23న రాష్ట్రంలో 17 బిసి డిగ్రీ గురుకుల కళాశాలలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సూర్యాపేట జిల్లా కేంద్రానికి కూడా ఒక డిగ్రీ కళాశాల మంజూరు చేయించిన ఘనత మంత్రి జగదీష్‌రెడ్డికి దక్కుతుంది. 2023-24 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చి తరగతులు ప్రారంభించనున్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 15 బిసి డిగ్రీ గురుకుల కళాశాలల్లో 15360 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ విద్యా స ంవత్సరం మంజూరైన 17 డిగ్రీ కళాశాలల్లో మరో 16320 మంది విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. రాష్ట్రంలో వెనుకబడిన విద్యార్థులకు కార్పోరేట్ స్థాయిలో విద్యనందించాలనే మంచి లక్ష్యం, సంకల్పంతో ప్రారంభించిన గురుకుల బిసి కళాశాలల్లో 31,680 మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు విద్యార్థులు చూపుతున్న ఆసక్తికి భవిష్యత్‌లో సంక్షేమ గురుకులాలు మరిన్ని పెరగనున్నాయి. ప్రభుత్వం గురుకులాల ఏర్పాటుకు ఎక్కువగా మొగ్గు చూపుతుందనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు.

# ఇంటి దొంగ ...!

మొదటి పేజీ తరువాయి

ఉండగా రూ.60లక్షలు కాజేసి పరారయ్యాడు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా స్పందించిన పోలీసులు సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో స్పెషల్ టీంగా ఏర్పాటు చేసి దొంగను వెంటనే పట్టుకున్నారు. రెండవ రోజుకే కేసును చేధించిన సీఐపై పలువురు అభినందనలు వర్షం కురిపారు. అనంతరం భువనగిరిలో జరిగిన విలేకర్ల సమావేశంలో భువనగిరి ఏసీపీ వెంకట్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ .. బొమ్మలరామారం మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన ధారావత్ బిచ్చాలు నాయక్, ఇటీవల కాలంలో తన కుటుంబ అవసరాల కోసం, తన యొక్క భూమిని అమ్మాడు. అమ్మగా వచ్చిన డబ్బు రూ.60,50,000లను ఒక గోనె సంచిలో పెట్టి అట్టి గోనె సంచిని తమ ఇంటిలోని బాత్రూంపైన సజ్జపైన దాడి పెట్టాడు. భూమి అమ్మి డబ్బు వచ్చిన విషయం తెలిసిన తమ్ముని కొడుకు ధరావత్ వినోద్ ఎలాగైనా అట్టి డబ్బులను దొంగలించాలని అనుకుని అవకాశం కొరకు వేచి చూస్తున్నాడు. ఈ నెల 22వ తేదీన బిచ్చాలు నాయక్ తమ ఇంటిలోని బాత్‌రూం రిపేర్ చేయించడానికి తమ గ్రామానికి చెందిన ఇద్దరు యువకు లను పెట్టి, పనులు అప్పగించారు. బిచ్చాలు భార్య అండగాలు వాళ్లతో పనిచేయిస్తుండగా బిచ్చాలు నాయక్, అతడి బిడ్డ, అల్లుడు తమ పనుల కోసం బయటకు వెళ్ళారు. అట్టీ అవకాశం గమనించిన వినోద్ ఇంట్లోకి వెళ్ళి పని వాళ్ళతో, తన పెద్దమ్మతో మాట్లాడుతూ .. డబ్బు మూట బాత్రూం పైన ఉన్న విషయం తెలుసుకుని సుమారు 4.30 గంటలకు బాత్రూం పైకి ఎక్కి డబ్బుల మూట దొంగిలించి వెళ్ళాడు. అనంతరం అట్టి డబ్బుతో తన బండిపై తన అత్తగారి ఇంటికి పోచంపల్లి మండలం ఇంద్రి యాల గ్రామానికి వెళ్ళి అక్కడ అతని బావమరిది బానోత్ విజయ్, అత్త బానోత్ కౌసల్య సహాయంతో అట్టి డబ్బుల మూటను గుంతతీసి అందులో పాతిపెట్టారు. అదే రాత్రి డబ్బు పోయిన విషయం గమనించిన బిచ్చాలు కుటుంబసభ్యులు మరునాడు ఉదయం బొమ్మలరామారం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి పరిశీధన చేపట్టిన సీ.ఐ బీ.సత్యనారాయణ దర్యాప్తు చేసి ధరావత్ వినోద్‌ను అరెస్టు చేసి, అతడిచ్చిన సమాచారం ప్రకారం ఇంద్రియాల గ్రామానికి వెళ్ళి, అక్కడ గుంతలో దాడి పెట్టిన డబ్బును వెంటనే రికవరీ చేశారు. నిందితుడి నుండి రూ.60,50,000లతో పాటు ఓ సెల్‌ఫోన్, ఓ బైకును స్వాధీనం పరుచుకుని నిందితుడిని నేడు రిమాండ్ చేయబోతున్నట్లు ఏసీపీ వెంకట్‌రెడ్డి మీడియాకు తెలిపారు.




# రూ.లక్ష ఆర్థికసాయం దరఖాస్తుల పరిశీలన ప్రారంభం



మొదటి పేజీ తరువాయి

లబ్ధిదారుల ఎంపికకు ప్రభుత్వం రెండు రోజుల కిందట ప్రత్యేకంగా మార్గదర్శకాలను విడుదల చేసింది. చేతివృత్తుల వారితోపాటు సంచార జాతుల వారికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ధేశించింది 14 కులవృత్తులతోపాటు ఎంబిసిలలో స్థానికంగా నివాసం ఉంటూ ఆర్థిక ఇబ్బందులున్న వారిని ప్రత్యేకంగా గుర్తించి ద్వితీయ ప్రాధాన్యం కింద సాయం అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించింది. నిర్ధేశించిన కులాల్లో దివ్యాంగులు, ఒంటరి మహిళలు, నిరుద్యోగ యువతకు సైతం ప్రాధాన్యం ఇవ్వాలని మార్గదర్శకాల్లో వెల్లడించారు. వీలైనంత వరకు మెజారిటీ దరఖాస్తులకు ఆర్థికసాయం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది.

**కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ...**

బిసి కార్పోరేషన్‌కు వచ్చిన దరఖాస్తులను మండలాలు, పట్టణాల వారీగా విభజించి ఎంపిడిఓ, పురపాలక సంఘం కమిషనర్ల లాగిన్‌లకు చేరవేస్తారు. ఆయా దరఖాస్తులను స్క్రూటినీ అధికారులుగా వ్యవహరిస్తున్న ఎంపిడిఓలు, కమిషనర్‌లు పరిశీలన చేయనున్నారు. తదనంతరం నిబంధనలకు అనుగుణంగా ఉన్నవాటిని బిసి కార్పోరేషన్ ద్వారా కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు.

**రెండు రోజుల్లో పూర్తి చేయనున్న అధికారులు..**

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 23 నుంచి 26 వరకు మూడు రోజుల పాటు రూ.లక్ష ఆర్థిక సాయం కోసం వచ్చిన దరఖాస్తులను ఎంపిడిఓలు, కమిషనర్‌లు పరిశీలిస్తారు. నిబంధనలకు అనుగుణంగా లేని వాటిని తిరస్కరిస్తారు. అర్హత సాధించిన లబ్ధిదారులతో కూడిన జాబితాను రూపొదించి నివేదిస్తారు. ఆయా జాబితాను కలెక్టర్‌ను సమర్పిస్తారు. కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ తుది లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# తెచ్చుకున్న తెలంగాణలో ఇప్పటికే 10ఏళ్ళ వృధా అయిపోయింది



మొదటి పేజీ తరువాయి

కలిసి పాదయాత్ర కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్, మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వేదాసు శ్రీధర్‌కుమార్, పిఏసిఎస్ చైర్మన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి, యంపిపి పెరుమాళ్ళ శేఖర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, కేతేపల్లి మండల అధ్యక్షులు కంపాసాటి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, యండి యూసఫ్‌జానీ, అబ్దుల్ మజీద్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, నర్సింగ్ మహేష్‌గౌడ్, వెంటెపాక సతీష్, మహిళాకాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దేవిక, చాణక్య, ప్రభు కుమార్, నల్లగొండ మహేష్, నల్లగొండ సాయి, వెంకటేష్, సురేష్, మధు, శ్రవణ్, హరీష్, మహేష్, మాచర్ల శేఖర్, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు, పిఎం కిసాన్ కోసం రైతులు దరఖాస్తు, ఈకెవైసి చేసుకోవాలి

## మండల వ్యవసాయాధికారి సైదానాయక్

**మాడ్గులపల్లి, జూన్ 24 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పంట పెట్టుబడి ఆర్థికసహాయం రైతుబంధు, కేంద్రం అందిస్తున్న పిఎం కిసాన్ కోసం రైతులు దరఖాస్తులు ఈకేవైసి చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుబంధు పథకం కింద అందించే పంట పెట్టుబడి ఆర్థిక సహాయం పొందేందుకు జూన్ 16లోపు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన ప్రతిఒక్కరూ ఈనెల 25 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ పథకం కింద అందించే ఆర్థిక సహాయం పొందేందుకు రైతులు ఈనెల 30వ తేదీ వరకు తప్పనిసరిగా ఈకేవైసి చేసుకోవాలని సూచించారు. ఈకేవైసి చేసుకొని రైతులకు డబ్బులు జమకావని సూచించారు. రైతుబంధు కోసం దరఖాస్తుతోపాటు పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు ఖాతా పుస్తకం, ఆధార్ కార్డుజీరాక్స్‌లతో పాటు సెల్‌ఫోన్ నంబర్‌కు సంబంధించిన ఏఈఓలకు అందజేయాలని ఆయన తెలిపారు. ఈసమావేశంలో లక్ష్మీచిరుమర్తి మాడ్గులపల్లి కన్నెకల్ క్లస్టర్ ఏఈఓలు లావణ్య దేవనాయక్ వేణుగోపాల్ ఉన్నారు.



## బిజెపి నాయకుల సంతాపం

నడిగూడెం, జూన్ 24 (ప్రభాతవార్త)



మండలంలోని చాకిరాల గ్రామానికి చెందిన మండల బిజెపి ఉపాధ్యక్షుడు రాంపల్లి చక్రం మృతి పట్ల పార్టీ మండల నాయకులు శనివారం సంతాపం తెలిపారు. చ క్రం పార్థీవదేహంపై పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతి పార్టీకి తీరనిలోటన్నారు. మండలంలో పార్టీ పటిష్టతకు ఎంతగానో కృషి చేశారన్నారు. బిజెపి రాష్ట్ర నాయకురాలు నూకల పద్మావతి, మండల అధ్యక్షుడు దున్నా సతీష్, ఉపాధ్యక్షుడు షేక్ లతీఫ్, ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారు శోభారాణి, కొండయ్య తదితరులు సంతాపం తెలిపారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నడిగూడెం, జూన్ 24 (ప్రభాతవార్త)

పెండింగ్‌లో ఉన్న విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ అధ్యక్షుడు ఖలీల్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి అంజయ్య కోరారు. ఈ నెల 26న తహసీల్దార్ కార్యాలయాల ముందు జరిగే ఆందోళన కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విశ్రాంత ఉద్యోగులందరికీ కార్పొరేట్ హాస్పిటల్స్‌లో నగదు రహిత వైద్య సౌకర్యం కల్పించాలని, మధ్యంతర భృతి కల్పించి, వేతన సవరణ సంఘాన్ని నియమించాలని, ఈ కుబేర్ పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలు విడుదల చేయాలని, రూ. 398 వేతనం స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని కోరారు.

## డ్రైనేజిలు లేక నిల్వ ఉంటున్న వర్షపు నీరు

అనంతగిరి, జూన్ 24 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో గృహాల నుండి వెలువడే వ్యర్థపు నీరు, వర్షపు నీరు నిల్వ ఉండడంతో వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామానికి చెందిన 6వ వార్డు సభ్యులు గోవింద లింగయ్య పేర్కొన్నారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షానికి వార్డులో సిసి రోడ్డు పూర్తిగా మారిపోయిందన్నారు. విషయాన్ని వార్డు ప్రజలు తన దృష్టికి తీసుకురావడంతో స్పందించి వార్డు ప్రజలతో కలిసి తమ నిరసనను వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా డ్రైనేజీ నిర్మాణం జరపకుండా సిమెంట్ రోడ్డు నిర్మాణం జరిపారని, తదనంతరం కూడా డ్రైనేజి నిర్మాణం అసలు జరపకపోవడంతో ఇండ్లలో వాడిన వ్యర్థపు నీటితో పాటు వర్షపు నీరు కూడా రోడ్డుపైనే నిల్వ ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విషయమై స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా కనీసం స్పందించలేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే డ్రైనేజి నిర్మాణం జరిపి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## బిజెపి ఇంటింటి ప్రచారం

నడిగూడెం, జూన్ 24 (ప్రభాతవార్త)

మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా మండలంలోని తెల్లబెల్లి, రత్నవరం, వల్లాపురం, నడిగూడెం తదితర గ్రామాల్లో బిజెపి నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. 9 సంవత్సరాల కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ సాధించిన విజయాలను ఇంటింటికి తిరిగి వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి వచ్చేందుకు పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దున్నా సతీష్, లతీఫ్, నాగరాజు, బండారు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతన జీవోను అమలు చేయాలి

కోదాడ రూరల్, జూన్ 24 (ప్రభాతవార్త)



మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతన జీవోను అమలు చేసి నెలకు రూ. 25 వేలు వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన మధ్యాహ్న భోజన కార్మికుల పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభం అనంతరం మధ్యాహ్న భోజన కార్మికులు పిల్లలకు భోజనం వడ్డిస్తున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రీదేవా స్వచ్ఛంధ సేవా సంస్థ అనే కొత్త సంస్థను తీసుకువచ్చి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గత 20 సంవత్సరాలుగా పోరాటం చేసి స్వచ్ఛంధ సేవా సంస్థలను వెనక్కి తరిమినా మళ్లీ వాటిని తీసుకువచ్చి కార్మికులపై రుద్దడం, తీవ్రమైన చర్య అన్నారు. ప్రభుత్వం సంవత్సరానికొక కొత్త మెను తీసుకువచ్చి కార్మికులను ఇబ్బంది పెడుతుందన్నారు. దీంతో పాటు పెరుగుతున్న ధరలకనుగుణంగా మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతన చట్టంతో పాటు మెను చార్జీలు పెంచాలన్నారు. గత 20 ఏళ్లుగా మధ్యాహ్న భోజనానికి వంట గదులు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. మధ్యాహ్న భోజనం తయారీని స్వచ్ఛంధ సేవా సంస్థలకు అప్పగించే విధానాన్ని రద్దు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారన్నారు. ఈ సమావేశంలో మధ్యాహ్న కార్మిక సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గురజాల తిరపమ్మ, సుంకర అన్నపూర్ణమ్మ, రామానుజమ్మ, నాగలక్ష్మి, రమణ, పద్మ, సుజాత, సైదమ్మ, కర్ల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలి

కోదాడ టౌన్, జూన్ 24 (ప్రభాతవార్త)



ముదిరాజ్ కులస్తుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తించిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని ప్రభుత్వం వెంటనే బర్తరఫ్ చేసి ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు బుడిగ అంజయ్య, భాష బోయిన భాస్కర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో హుజూరాబాద్‌లో మీడియాలో పనిచేస్తున్న అజయ్‌ను దుర్భాషలాడడంతో పాటు ముదిరాజ్ కులంను అసభ్య పదజాలంతో దూషించిన కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యం ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులను పక్కనపెట్టి ఇటువంటి వ్యక్తులకు పదవులు ఇచ్చి కులాల మీద, జాతుల మీద అహంకారంతో దూషించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముదిరాజ్ కులస్తుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తించిన కౌశిక్‌రెడ్డి వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ కులస్తులందరికీ క్షమాపణలు చెప్పాలని, ప్రభుత్వం వెంటనే అతడిని ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా రానున్న రోజుల్లో కౌశిక్‌రెడ్డిని అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మూసి శ్రీనివాస్, తేనె ధనుంజయ, చాపల శ్రీను, రామయ్య, సారగండ్ల సత్తయ్య, వీరబాబు, ఎల్లయ్య, తోకల మల్సూరు, అల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## యువత సమాజ మార్పు కోసం పోరాడాలి

ప్రభాతవార్త, సూర్యాపేట




దేశంలో అనేక రుగ్మతలు కొనసాగుతున్నాయని, ఈ వ్యవస్థ మార్పు కోసం యువత పోరాడాలని న్యాయవాది భద్రయ్య అన్నారు. ప్రగతిశీల యువజన సంఘం జిల్లా 8వ మహాసభలు శనివారం జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమయ్యాయి. మహాసభకు ముందు పివైఎల్ అరుణ పతాకాన్ని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య ఎగురవేశారు. ఈ సందర్భంగా యువజన ఉద్యమంలో అమరత్వం పొందిన అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మహాసభలో న్యాయవాది భద్రయ్య మాట్లాడుతూ దేశంలో 36 కోట్లకు పైగా యువతరం ఉన్నదని, ఆ యువతరాన్ని నేటి పాలకులు పక్కదారి పట్టిస్తూ వారి మెదళ్లలో పాశ్చాత్యపు సంస్కృతి భావజాలాన్ని ఎక్కిస్తున్నారని విమర్శించారు. యువతరానికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులుగా అనేక అవతారాలు ఎత్తుతున్నారని, దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలన్నారు. యువత శక్తియుక్తుల్ని దేశ అవసరాలకు ఉపయోగించాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. అమర వీరుల అడుగుజాడల్లో యువతరం పయనించాలని కోరారు. పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కునుకుంట్ల సైదులు నివేదికను ప్రవేశపెట్టగా ప్రతినిధులు చర్చించి ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి గంటా నాగయ్య, బొడ్డు శంకర్, ఉదయగిరి, చందర్‌రావు, దారావత్ రవి, బోసగిరి గిరిబాబు, వీరబోయిన రమేష్, బండి రవి, ఇరుగు సురేష్, వేముల గణేష్. అనంతోజు రవీందర్, సుందరయ్య, బ్రహ్మం, దడిగా లింగయ్య, కుంట రవి తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపాక ముత్తయ్య మృతి బాధాకరం

మునగాల, జూన్ 24 (ప్రభాతవార్త)



బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్లపాక ముత్తయ్య మృతి బాధాకరమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలో తాళ్లపాక ముత్తయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేశగాని వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ వల్లపురెడ్డి రాంరెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు

కోదాడ రూరల్, జూన్ 24 (ప్రభాతవార్త)



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో బిటెక్ సిఎస్ఇ, సివిల్ రెండవ సంవత్సరం చదువు తున్న విద్యార్థినిలకు పైథాన్ ప్రోగ్రాం మీద అవగాహన, శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు కళాశాల అకాడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు తెలిపారు. టాస్క్‌కు చెందిన సాంకేతిక నిపుణులు వి. రాకేష్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు పైథాన్ ప్రోగ్రాం పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ సిహెచ్. నాగార్జునరావు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## నా ఇంటి ముందు నిర్మాణం గోడ ఆపించండి : బాధితురాలు సువర్ణ

తిరుమలగిరి 24 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని మాలిపురం గ్రామానికి చెందిన కామింద్ల సువర్ణ ఇంటి ముందు ఇంట్లోకి పోకుండా చీకటి ఎల్లయ్య అనే వ్యక్తి అక్రమ నిర్మాణం చేస్తున్నాడని ఇట్టి నిర్మాణాన్ని నిర్మాణం చేయకుండా ఆపమని మున్సిపల్ కమిషనర్‌కు ఈ నెల 5వ తేదిన ఫిర్యాదు చేసిన పట్టించు కోవడం లేదని అన్నారు. నేను ఇంటిని నిర్మించుకొని 20 సంవ త్సరాలు గడుస్తున్నప్పటికి రోడ్డుకు 50 ఫీట్లు వదిలిపెట్టి గతంలో నిర్మాణం చేసుకున్నానని ఇప్పుడు ఈ వ్యక్తి రోడ్డు బౌండరిలో ఇల్లు నిర్మాణం చేసుకుంటూ నా ఇంటికి అడ్డుగోడగా కడుతున్నాడని ఇట్టి అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని ఎన్నిసార్లు విన్నవించుకున్న మున్సిపల్ కమిషనర్, సిబ్బంది పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇంటి నిర్మాణాన్ని ఆపి నాకు న్యాయం చేయాలని ఆమె అధికారులను కోరారు.

## సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

తిరుమలగిరి 24 ప్రభాతవార్త



ఈ నెల 27న తిరుమలగిరి మండల కేంద్రంలో జరగనున్న కెటిఆర్ సభా స్థలాన్ని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పరిశీలించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి శాఖ మంత్రి కెటిఆర్ తిరుమలగిరి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసిన అనంతరం తుంగతుర్తి ప్రగతి నివేదన సభలో పాల్గొంటారు. ఈ సభా స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఏలాంటి అవకతవకలు లేకుండా ప్రాంగణాన్ని అన్ని హంగులతో ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల పట్టణ శాఖ అధ్యక్షులు రఘునందన్‌రెడ్డి, తిరుమని యాదగిరి, శోభన్‌బాబు, కందుకూరి లక్ష్మయ్య, సందీప్ నేత తదితరులు పాల్గొన్నారు.

## పండ్లు పంపిణీ చేయడం అభినందనీయం

నూతనకల్ 24 ప్రభాతవార్త



రోగులకు పండ్లు పంపిణీ చేయడం అభినందనీయమని మండల వైద్యాధికారిణి కీసర ఆశ్రితరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన ఉమ్మడి మండల పిఏసిఎస్, సర్పంచ్ కనకటి సునిత వెంకన్నల పెళ్లి రోజు సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కరుణసాగర్, మారగాని రమేష్, ముత్యం ప్రసాద్, గుండగాని మహేందర్, కిరణ్‌కుమార్, మహేష్, నరేష్, ప్రవీణ్, లింగన్న, గణేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ముదిరాజ్ జాతిపై చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలి

తుంగతుర్తి 24 ప్రభాతవార్త



ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి జర్నలిస్టు అజయ్‌ను కిడ్నాప్ చేసి ముదిరాజ్ జాతిపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని ముదిరాజ్ జిల్లా యువజన నాయకులు కొండ రాజు ముదిరాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ముదిరాజ్‌లను తన అహం కారంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాడి కౌశిక్‌కు పాడి కట్టే రోజులు మా ముదిరాజ్ చేతుల్లోనే ఉందన్నారు. ఆయనను వెంటనే ఎమ్మెల్సీ పదవి నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బేషరతుగా ముదిరాజ్ జాతికి క్షమాపణ చెప్పాలని ముక్కు భూమికి రాయాలని లేని యెడల ఏ గల్లిలో కూడా తిరగనివ్వమని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యువజన నాయకులు కొండా నరేష్, నాగరాజు, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కష్టాలను తీర్చిన ఎమ్మెల్యే

తుంగతుర్తి 24 ప్రభాతవార్త

మండల పరిధిలోని సంగెం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా నెలకొని ఉన్న కరెంటు సమస్యను ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ తీర్చడం పట్ల స్థానిక సర్పంచ్ ఏశమల్ల సుశీల సామెల్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ గ్రామంలో కొన్ని సంవత్సరాలుగా అన్నారం, రాజన్న తండా, సంగెం మీదుగా గుడి తండా వరకు అన్నారం సబ్ స్టేషన్ నుండి ఉన్న కరెంట్ లైన్‌కు ఎక్కడ కూడా ఏబి స్విచ్ లేకపోవడం వలన ఏ ఒక్క దగ్గర లైన్ సమస్య అయినా ఆ రోజంతా సంగెం గ్రామ ప్రజల ఇండ్లలో కరెంట్ లే మోటార్లు నడవక నీళ్లు రాక ఎన్నో ఇబ్బందులు పడేవారని అన్నారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించు కోకపోవడంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకవచ్చారు. దీంతో ఆయన స్పందించి అధికారులతో మాట్లాడి వెంటనే రాజన్న తండాకు వెళ్లే దగ్గర గుడి తండాకు వెళ్లే దగ్గర ఏబి స్విచ్‌లు వేయించడంతో కరెంటు సమస్య తీరిందన్నారు. ఈ కార్యక్రమంలో సృజన్, మధుసుదన్‌రెడ్డి, రవి, వెంకన్న, శ్రీను, సంసోను, నాగరాజు, సంతోష్, వెంకటరత్నం, బీసు, లింగయ్య పాల్గొన్నారు.



## తిమ్మాపురం పాల కేంద్రం చైర్మెన్‌గా చల్లా వేణుధర్‌రెడ్డి

జాజిరెడ్డిగూడెం 24 ప్రభాతవార్త



మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో పాల కేంద్రం ఎన్నికలను వైస్ ఎంపిపి మారిపెద్ది భవాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. చైర్మెన్‌గా చల్లా వేణుధర్‌రెడ్డి ఐదవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, పటేల్ సురేందర్‌రెడ్డి, పెద్దిరెడ్డి వేణుధర్‌రెడ్డి బోడుపల్లి శ్రీను, కాడేకుల లచ్చమ్మ, మారిపెద్ది మంగమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాల కేంద్రం చైర్మెన్ చల్లా వేణుధర్‌రెడ్డి, డైరెక్టర్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కందుల దశరథ రామారావు, బిఆర్ఎస్ నాయకులు చిన్న తిరుమల రావు, కర్ణాకర్‌రెడ్డి, మల్లయ్య, సదానందరావు, నర్సయ్య, వెంకన్న, కాంతారావు, భిక్షం, కనకయ్య, కొండల్, సోమయ్య, నర్సయ్య, మధు, వెంకటేష్, రవి, మల్లేష్, మధు, రవి, బ్రహ్మచారి, నరేష్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలి

జాజిరెడ్డిగూడెం 24 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఈ నెల 27న జరిగే తుంగతుర్తి ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ కోరారు. ఈ ప్రగతి నివేదన సభకు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటిఆర్, విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. తుంగతుర్తి అభివృద్ది ప్రధాత గాదరి కిషోర్‌కుమార్ అధ్యక్షతన జరిగే సభకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో బిఆర్ఎస్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలన్నారు.

## మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వైస్ ఎంపిపి

నాగారం 24 ప్రభాతవార్త



నాగారం మండల కేంద్రానికి చెందిన పాల్వాయి రేణుక(18) అనారోగ్యంతో మృతి చెందగా శనివారం స్థానిక వైస్ ఎంపిపి గుంతకండ్ల మణిమాల మృతురాలి కుటుంబాన్ని సందర్శించి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆమె వెంట చిప్పలపల్లి సోమయ్య, గ్రామశాఖ అధ్యక్షులు ఎలుక సైదులు, మురళి, మల్లేష్, రాములు తదితరులు ఉన్నారు.

## గ్రామాల సమగ్ర అభివృద్ధే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

నాగారం 24 ప్రభాతవార్త

రాష్ట్రంలో అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం నాగారం మండల పరిధిలోని ఫణిగిరి క్రాస్ రోడ్డు నుండి ఈటూరు సిఆర్ఐఎఫ్ కింద మంజూరైన 4 కోట్ల రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించి మాట్లాడుతూ గ్రామాలలో ప్రజల సౌకర్యార్థం అన్ని రకాల వసతులను కల్పించిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. గత పాలకులు చేయలేని పనులను నియోజకవర్గంలో మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో పూర్తి చేసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచామని అన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ మంత్రి పర్సనల్ సెక్రటరీ ముకుందారెడ్డి, వైస్ ఎంపిపి గుంతకండ్ల మణిమాల, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్ గుండగాని అంబయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రాంరెడ్డి, తిరుమలగిరి మున్సిపాల్టీ వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, పొదిల రమేష్, చంద్రమౌళి, బాలమల్లు, సర్పంచ్ పేరాల సరిత యాదగిరి, నరసింహరెడ్డి, యాదగిరి, శ్రీను, రమేష్, పంచాయతీ కార్యదర్శి భవాని తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ నిర్మాణాన్ని పరిశీలించిన కాంగ్రెస్ బృందం

తిరుమలగిరి 24 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని 5వ వార్డులో సువర్ణ ఇంటికి అడ్డంగా ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టడాన్ని కాంగ్రెస్ నాయకులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితురాలు సువర్ణ తమ ఇంటికి అడ్డంగా కొందరు ఇంటి నిర్మాణాన్ని అనుమతులు లేకుండా చేపడుతున్నారని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఎవరు పట్టించుకోవడం లేదని చెప్పారు. వెంటనే మున్సిపల్ అధికారులు పర్యవేక్షించి అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.నరేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేరాల వీరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు సుధాకర్, మధు, రాజేష్, మహేష్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత పాలనే మోదీ లక్ష్యం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త

దేశంలో అవినీతి రహిత పాలన అందించాలనేది మోదీజీది ప్రత్యేక లక్ష్యమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అయిలాపూర్ గ్రామంలో కార్యకర్తలతో సమావేశమై ప్రధాని మోదీ ప్రవేశ పెడుతున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ అధికారం చేపట్టిన 9ఏళ్లలో అవినీతి రహిత పాలనతో ముందుకు సాగుతున్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎన్నో రకాల పథకాలను ప్రవేశపెట్టారన్నారు. బీఆర్ఎస్ నిరంకుశ పాలనకి చరమగీతం పాడాలని, కేసీఆర్ చేస్తున్న అవినీతి పాలనను ప్రజలకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అంబల్ల సుదర్శన్, ఎస్సీ మోరా ్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోరుపాక రమేష్, బీజేపీ మండలాధ్యక్షుడు పంచిరి విజయ్, ఎస్సీ మోర్చా మండలాధ్యక్షుడు



వెల్పుల నర్సయ , నాకులు సురేష్, నాగరాజు, వెంకట్‌రెడ్డి రాజు, రాజేందర్, దామోదర్, తిరుమల్, గణేష్,మనోజ్, నరేందర్, ప్రతాప్, రాహుల్, రవి, నరేష్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూన్ 26న లీగల్ లిటరసీ క్యాంప్ నిర్వహణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జూన్ 26న నిర్వహించే లీగల్ లిటరసీ క్యాంప్‌ను మదర్ థెరిసా కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.హేమంత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మదర్ థెరిసా కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో ఈ నెల 26న సాయంత్రం 5.15గంటలకు లీగల్ లిటరసీ క్యాంప్‌ను ఏర్పాటు చేస్తామని, ఇందులో విద్యార్థులు నాల్సా ద్వారా డ్రగ్స్ నిర్మూలన, బాధితులకు అందించే లీగల్ సేవలు, డ్రగ్స్ నిర్మూలనకు చేపట్టే చర్యలపై, లీగల్ సర్వీసెస్ సేవలపై అవగాహన ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.హేమంత్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఓటమి భయంతోనే సింగరేణి ఎన్నికలను వాయిదా వేయించిన రాష్ట్ర ప్రభుత్వం

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం ఓటమి భయంతోనే సింగరేణి ఎన్నికలను వాయిదా వేయించిందని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహా రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణిలో 2017 అక్టోబర్ 5న జరిగిన గత ఎన్నికలు రెండు సంవత్సరాల కాలపరిమితికే ముగించినా కూడా అనేక కారణాల రీత్యా వాయిదా వేస్తూ వస్తున్న సింగరేణి ఎన్నికలు ఎట్టకేళకు తుగి దశకు చేరుకున్న నేపథ్యంలో కూడా సింగరేణి ఎన్నికలలో ఓడిపోతే దాని ప్రభావం కోల్‌బెల్ట్ ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యేలందరి ఓటమికి కారణమవుతుందని, తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా దీని ప్రభావం ఉంటుందని భావించిన రాష్ట్రప్రభుత్వం సింగరేణి ఎన్నికలకు సిబ్బందిని ఇవ్వలేమని కలెక్టర్లతో లెటర్స్ రాయించి, కోర్టులలో ఆశ్రయించి ఎన్నికలను వాయిదా వేయించిన పరిస్థితి ఉన్నదని అన్నారు. సింగరేణి ఎన్నికలంట రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత ఆందోళన ఉన్నదో అర్థమవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నీతిని, యాజమాన్యం దుర్నీతిని ఆయన తీవ్రంగా దుయ్య బట్టారు. ఎన్నికలు పెట్టించకపోయినా



అన్ని యూనియన్లను సమానంగాచూడాలని, డిప్యూటీ సిఎల్‌సి దగ్గర జరిగిన అగ్రిమెంట్లను కింది స్థాయి వరకు యాజమాన్యం ఆదేశాలు జారీ చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. లేని పక్షంలో అన్ని యూనియన్లు కలిసి జరుగబోయే అధికారిక, అనధికారిక, పిట్ డిపార్ట్‌మెంట్ లెవల్ కమిటీలలోస్తంభింపజేస్తామని హెచ్చరించారు.

## కోరుట్ల డెవలప్‌మెంట్ ఫోరం నూతన నియామకం



కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు వెళ్లాలనే సంకల్పంతో కోరుట్ల డెవలప్‌మెంట్ ఫోరం నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిలో అధ్యక్ష, కార్యదర్శులు చెన్న విశ్వనాథం, పేట భాస్కర్, ఉపాధ్యక్షులుగా ఎగ్యారపు మురళి, మిర్జా ముఖ్రం, కోశాధికారిగా రాచకొండ పెద్దదేవన్న, సహాయ కార్యదర్శిగా పాతర్ల విజయ్, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ రఫీ, కమిటీ సభ్యులుగా షాహిద్ మహ్మద్‌షేక్, రాడం అశోక్, ఎండి.అబ్దుల్ అజీజ్, సయ్యద్ ఏక్బాల్‌లు నియమితులయ్యారు. ఈ సమావేశంలో నాయకులు ఇలియాస్ ఖాన్, సుతారి రాములు, మానుక ప్రవీణ్, మాసం నరేందర్, అందె రామయ్య, ఎన్నం రాధ, సాంబారి మహేష్, తాళ్లపల్లి గంగరాజం, రాజగణేష్, అలీ తదితరులు పాల్గొన్నారు.

## గోపరపల్లిలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం ప్రారంభించిన తహశీల్దార్ కె. రమేష్

ఓదెల, ప్రభాత వార్త



ఓదెల మండలంలోని గోపరపల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని తహశీల్దార్ కె. రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కె. రమేష్ మాట్లాడుతూ.... రాష్ట్ర సిఎం కేసీఆర్ యువకుల కొరకు గ్రామ గ్రామాన క్రీడ మైదనాన్ని ఏర్పాటు చేశారని, చదువుకున్న విద్యార్థులు, యువకులు క్రీడలలో రాణించి వాళ్ళ ప్రతిభ కనపరచడానికి దోహదపడుతుందని శనివారం గోపరపల్లి గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జీ. సత్తయ్య, సర్పంచ్ కర్క మల్లారెడ్డి, ఎంపిటిసి గోపు లావణ్య నారాయణ రెడ్డి, ఎంపివో వాజీద్, సూపరిండెంట్ శ్రీధర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాగుడుకై బానిసై వ్యక్తి ఆత్మహత్య

కోరుట్ల, ప్రభాతవార్త




పట్టణంలోని అల్లమయ్యగుట్ట ప్రాంతానికి చెందిన నూనె సాయిలు (45) అనే వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కోరుట్ల ఎస్సై కిరణ్‌కుమార్ వివరాల ప్రకారం సాయిలు హమాలీ పని చేస్తు జీవనం సాగిస్తూ తాగుడుకు బానిసయ్యాడు. దీంతో సాయిలు భార్య ఇళ్లు వదిలిపోవడంతో సాయిలు ఒంటరిగా జీవిస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం కాలనీ శివారులోని ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు వివరించారు. మృతునికి భార్యతో పాటూ కొడుకు, కుమారుడున్నారు.

## అన్ని సంఘాలతో సమావేశాలు నిర్వహించాలి

### - ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు ప్రస్తుతం నిర్వహించలేని పరిస్థితుల్లో యాజమాన్యం టి బి జి కె ఎ న్ తో పా టు చట్టబద్ధమైన ఐదు జాతీయ సంఘాలతో 1998వ సంవత్సరం లోపు ఉన్న నెగోషియేషన్ ప్రకారం సమావేశాలు నిర్వహించాలని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ డిమాండ్‌చేశారు. హైదరాబాద్‌లోని ఐఎన్‌టియుసి భవన్‌లో ఐఎన్‌టియుసి జాతీయ కార్యదర్శి జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో యూనియన్ ఎగ్జిక్యూటీవ్ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గనులు, డిపార్ట్‌మెంట్‌లు, జిఎం, కార్పొరేట్ కమిటీ స్థాయిల్లో జరిగే చర్చలకు అన్ని కార్మిక సంఘాలప్రతినిధులను ఆహ్వానించి, ఫలప్రదమైన సూచనలు, సలహాలను స్వీకరించి కంపెనీ మనుగడ, పురుఓభివృద్ధికై, కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు, మెరుగైన పారిశ్రామిక సంబంధాలను మరింత మెరుగు పరుచుకోవాలని అన్నారు. కేవలం ఒక ఐఎన్‌టియుసి మాత్రమే కార్మికుల పక్షాన పోరాడుతుందని, ఐఎన్‌టియుసికే పటిష్టమైన నాయకులు, కార్యకర్తలు ఉన్నారని అన్నారు. అనంతరం ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవ రెడ్డిని ఆత్మీయంగా సన్మానించి, రామగుండంలో జరిగే ఐఎన్‌టియుసి జాతీయ మహాసభలకు ఆహ్వానించారు. ఈసమావేశంలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఐఎన్‌టియుసి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకోని మృతి..

తిమ్మాపూర్:ప్రభాతవార్త

కడుపునొప్పి భరించలేక ఆత్మ హత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలో జరిగింది.పోలంపల్లి గ్రామానిక్లిన చెందిన గొల్లెన సది వయస్సు 36 యితను గత ఆరు నెలల నుండి తీవ్రమైన కడుపునొప్పితో భాదపడుతూ జీవితంపై విరక్తి చెంది శనివారం ఉదయం ఆరున్నరగంటల ప్రాంతంలో ఇంటిలో ఎవరూ తేని సమయంలో పాలిస్టర్ చీరతో ఉరివేసుకొని చనిపోయినాడని మృతుని బార్య గొల్లెన సనీత ఫిర్యాదు మేరకు ఎల్ యం డి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా శ్రీపెద్దమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అయిలాపూర్ రోడ్‌లోని శ్రీపెద్దమ్మ ఆలయంలో ఆలయ 13వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ పాల్గొని పూజలు నిర్వహించుకోగా ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పీసరి నర్సయ్య, బండారి వెంకటి, దాసరి రాజశేఖర్, కలాల సాయిచంద్, సోరుపాక రమేష్, ఎర్ర రాజేందర్, దామోదర్, తిరుమల్,ఆలయ కమిటీ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త

మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన గూజె గంగనర్సయ్య (42) అనే వ్యక్తి గ్రామ శివారులోని ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కోరుట్ల ఎస్సై కిరణ్‌కుమార్ వివరాల ప్రకారం గంగనర్సయ్య గత కొన్ని సంవత్సరాలుగా గల్ఫ్ దేశాలకు వెళ్లి వస్తున్నా ఆర్థికంగా నిలదిక్కుకోక పోగా తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులు బాధపడుతున్నాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురై ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు వివరించారు. మృతుని భార్య అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్యతో పాటూ ఇద్దరు కుమారులున్నారు.

## భారతీయ కిసాన్ సంఘ్‌ను బలోపేతం చేయాలి

మునగాల, జూన్ 24 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో శనివారం భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సతీష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ రైతు సమస్యలైన విద్యుత్, రెవిన్యూ, ధరణితో ఏర్పడిన సమస్యలను అధిగ మించుటకు తగిన పరిష్కార మార్గాలను అన్వేషించుకుని జిల్లా అధికారులతో సత్సంబంధాలు కలిగి ప్రతి నెల మూడవ సోమవారం సమావేశం నిర్వహించుకుని జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. కిసాన్ సంఘ్ బలోపేతం కోసం జనవరిలో జరిగే సభ్యత్వ అభియాన్‌లో 20 వేల మంది రైతులను సభ్యులుగా చేర్చుకోవాలని, దానికి జిల్లా బాధ్యులు మండలాల వారీగా 100 గ్రామాలను ఎంపిక చేసుకుని ఇప్పటి నుండే ప్రయత్నాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్యాల వెంకటరెడ్డి పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేంద్రీయ వ్యవసాయ అధ్యక్షుడు అరవపల్లి వీరభద్రరావు, జిల్లా కార్యదర్శి అబ్బిరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి

చిలుకూరు, జూన్ 24 ప్రభాతవార్త ;



కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలానికి చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకులు కొల్లు నర్సయ్య, తెలుగు నాడు విద్యార్థి సంఘం నాయకుడు పట్టా నాగరాజులు టిడిపి రాష్ట్ర, జిల్లా పదవులు అలంకరించిన సందర్భంగా శనివారం టిడిపి మండల కన్వీనర్ కొండా సోమయ్య ఆధ్వర్యంలో వారికి చాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలతో ఘనంగా సతకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపికి తెలంగాణ రాష్ట్రంలో పూర్వ వైభవం తీసుకరావాడానికి ప్రతి ఒక కార్యకర్త కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరి ముత్తినేని సైదేశ్వరరావు, టిడిపి రాష్ట్ర మాజి కార్యదర్శి నంబూరు సూర్యం, టిడిపి కోదాడ పట్టణ కన్వీనర్ ఉప్పు గుండ్ల శ్రీనివాసరావు, మండల ప్రచార కార్యదర్శి కొల్లు సత్య నారాయణ, సీనియర్‌నాయకులు, సాతులూరి గుర్వయ్య, టిడిపి నాయకులు పిట్టల శోభన్‌బాబు, సురేష్, కొండా లక్ష్మయ్య, షేక్ మస్తాన్, తలారి పుల్లారావు, ముదిగొండ యల్లయ్య, మరీద్ శ్రీను, సుల్తాన్ అచ్చయ్య, గంగిరెడ్డి సైదిరెడ్డి, గుజ్జుల నర్సిరెడ్డి, షేక్ ఖాజా తదితరులున్నారు.

## సీతారామచంద్ర స్వామి దేవాలయ భూమి కౌలు బహిరంగ వేలం



**చిలుకూరు, జూన్ 24 ప్రభాతవార్త :** మండలంలోని బేతవోలు గ్రామంలో వేచియున్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ భూమి కౌలు బహిరంగ వేలం శనివారం దేవాలయ ప్రాంగణంలో ఆలయ మేనేజర్ మృత్యుంజయ శాస్త్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. దేవాలయానికి సంబందించిన 1437,1432,1404,1407,1409,1410,660, సర్వేనెంబర్ల గల 22 ఎకరాల బూములను వేలం నిర్వహించగా 36 మంది హాజరై అందులో నలుగురు వట్టికూటి నాగయ్య,యగ్గడి రామారావు, గుండు గోపి, నెమ్మాది వసంతరావులు,25000 వెలు డిపిజిట్ కట్టి వేలం పాడగా వట్టికూటి నాగయ్య 5 లక్షల 50 వేల రూపాయలకు వేలం పాడి దక్కించుకున్నారుగత సంవత్సరం కంటే లక్ష మూపై వేలు పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి ఈ రమేష్, ఆలయ చైర్మన్ యగ్గడి శ్రీనివాస్, ఎంపిటిసిలు దనమూర్తి, సైదాబాబు,తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో ఆలయ అభివృద్ధి : ఆలయ చైర్మన్ వాకిటి బస్వారెడ్డి

బీబీనగర్, జూన్ 24 ప్రభాతవార్త

దాతల సహకారంతో ఆలయాభివృద్ధి చేశామని శ్రీ లింగ బస్వేశ్వర స్వామి ఆలయ చైర్మన్ వాకిటి బస్వారెడ్డి అన్నారు. శనివారం పడమటి సోమారంలోని ఆలయ ప్రాంగణంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆలయ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోలి ప్రణీత పింగల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచు తలబోయిన గణేష్ యాదవ్, ధర్మకర్తల సహకారంతో ఆలయ పున నిర్మాణంలో భాగంగా గుడిపై గాలి గోపురం, గుడి సాలారం, నూతన ధ్వజ స్తంభం ప్రతిష్ట, నూతన పోచమ్మ, మారమ్మ దేవాలయాల ఏర్పాటు, దేవాలయ ప్రహరిగోడ నిర్మాణంతో పాటు పలు కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. శనివారం తన పదవీ కాలం ముగుస్తుండటంతో దేవాలయ అభివృద్ధికి సహకరించిన దాతలకు, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణీత పింగల్‌రెడ్డి, రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి,



బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, సర్పంచు తలబోయిన గణేష్ యాదవ్‌లతో పాటు గ్రామ పెద్దలకు ఆయన ఆలయ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇక ముందు కూడా దేవాలయ అభివృద్ధి కోసం తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు బద్దం అంజయ్య, యరబోతు భాస్కర్, గండు చంద్రయ్య తదితరులున్నారు.

## ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

చౌటుప్పల్, జూన్ 24 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకుని వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న తరుణంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ముదిరాజ్ మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించడంతో పాటు ఓ ముదిరాజ్ జర్నలిస్టుల అజయ్‌పై దాడి చేయడం హేయమైన చర్య అని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు పాశం సంజయ్‌బాబు ఆరోపించారు. చౌటుప్పల్ మండల ముదిరాజ్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో శనివారం కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. తక్షణం ఎమ్మెల్సీగా కౌశిక్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలని, ముదిరాజ్ జాతికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయ



కులు జింకల కృష్ణ, కానుగు శేఖర్, యాట రమేష్, దేప శ్యామ్‌సుందర్, పాశం రవితేజ, ఎలమోని శ్రీకాంత్, బొబ్బిళ్ల రాజేందర్, సొప్పరి మల్లేశం, గుండ్ల శివ, బొబ్బిళ్ల సుభాష్, కొరివి శేఖర్, నిరుడు మురళి, దుర్గం శివ, అన్నవుల నరేష్, సొప్పరి మల్లేశం, బాలమోని శ్రీకాంత్, జంగం వెంకటేశం, సొప్పరి శంకర్, దేప నరేష్, పాశం యుగేందర్, విష్ణు తదితరులున్నారు.

## గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన జూనియర్ జడ్జి మహతి వైష్ణవి

చౌటుప్పల్, జూన్ 24 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని బాలికల గురుకుల పాఠశాలను శనివారం చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి తాడూరి మహతి వైష్ణవి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను, వసతి గృహాలను, వంట శాలలను, వంట సామాగ్రి, నిల్వ ఉంచిన బియ్యం, ఇతర సామాగ్రి, కంప్యూటర్ గదులను సందర్శించారు. విద్యార్థులతో తరగతి గదుల్లో వారి ప్రతిభ, విద్యాబోధనలు తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న ఆహారం, ఆరోగ్యం, సౌకర్యాలపై ముచ్చటించారు. విద్యార్థినీలకు కల్పిస్తున్న మౌళిక సదుపాయాలు, ఆహారం, విద్యా, వారి ప్రతిభ పట్ల జడ్జీ సంతృప్తిని వ్యక్తం చేస్తూ మరింత ఉన్నత విద్యను అభ్యసించాలంటే గురులు చెప్పిన విధంగా ఉత్తమ క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సరోజమ్మ, ఎస్ఎంసి చైర్మన్ చింతల సాయిలు తదితరులున్నారు.

## నిరుపేద మిత్రుని కుటుంబానికి స్థలం విరాళం

మునగాల, జూన్ 24 ప్రభాతవార్త

ఒక నిరుపేద మిత్రుని మరణం ఆ స్నేహితులను కలచివేసింది. మిత్రులందరూ కలిసి ఒక స్థలం కొనుగోలు చేసి అతని కుటుంబానికి విరాళంగా అందజేశారు. మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన లంజపల్లి మంగయ్య ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులకు అండగా ఆర్థికంగా ఆదుకునేందుకు అతని 10వ తరగతి మిత్రులందరూ కలిసి గ్రామంలో ఇంటి స్థలం కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ బాండ్‌ను మంగయ్య భార్య రేణుకకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మునగాల ఉన్నత పాఠశాలలో 1997-98 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎసిపి మొగిలయ్య

చౌటుప్పల్, జూన్ 24 ప్రభాతవార్త



దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలని చౌటుప్పల్ ఎసిపి మొగిలయ్య అన్నారు. చౌటుప్పల్ లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా ఆధ్వర్యంలో అంకిరెడ్డిగూడెంలోని ప్రభుత్వ మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులకు సమకూర్చిన స్కూల్ బ్యాగులను పోలీస్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్, ఆర్‌సి ప్రకాష్‌గుప్తాలతో కలిసి ఎసిపి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ప్రభుత్వ పాఠశాలలకు అందిస్తున్న తోడ్పాటును అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కాసుల వెంకటేశం, కోశాధికారి కొసనం రాంరెడ్డి, డిసి సభ్యులు గోశిక కరుణాకర్, ఎం.రమేష్, ఎండి.అతహార్‌పాషా, గోవగోని లక్ష్మణ్‌గౌడ్, సిలివేరు మంగయ్య, ఎస్.సత్యనారాయణ తదితరులున్నారు.

## ఈఆర్ఎస్ ఆన్‌లైన్ దరఖాస్తులకు ఇంటర్వ్యూలు



సంస్థాన్‌నారాయణపురం, జూన్ 24 ప్రభాతవార్త

నారాయణపురం మండలంలో ఈఆర్ఎస్ ఆన్‌లైన్ దరఖాస్తులకు శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలను నిర్వహించారు. దరఖాస్తులు చేసుకున్న వారికి ఎంపిడిఓ రాములు, సిడిపిఓ శాగంటి శైలజ, ఎపిఎం యాదయ్యలు ఇంటర్వ్యూలు నిర్వహించారు.

# ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో దోపిడిని అరికట్టాలి

## సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నల్ల వెంకటయ్య



దేవరకొండ, జూన్ 24, (ప్రభాతవార్త):

నియోజకవర్గంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలులో అధికారులు దోపిడికి పాల్పడుతూ రైతులను నిలువున దోచుకుంటున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వెంకటయ్య అన్నారు. శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రైతులు పండించిన ధాన్యమును కొనుగోలు కేంద్రం ద్వారా తెలిపారు. రైతులు పండించిన ధాన్యమును కొనుగోలు కేంద్రం ద్వారా మిల్లర్లు దిగుమతి చేసుకుంటూ ఒక్కో దాన్యం బస్తాపై మూడు కేజీల వరకు కోత విధిస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని మండిపడ్డారు. ఇదేమిటని ప్రశ్నిస్తే తాలు, తడిసినవడ్లు, తరుగు పేరుతో కొర్రీలు పెడుతూ రైతులను నిలువునా దోచుకుంటున్నారని తెలిపారు. డిండి మండలం టిగొరాంలో కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న తతంగం రైతుల పాటిట శాపంగా మారిందని పేర్కొన్నారు. సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడంతో రైతులు పండించిన దాన్యాన్ని కేంద్రానికి తీసుకువస్తే అధికారులు మోసాలకు పాల్పడుతూ రైతులను నట్టేట ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిండి మండలం టిగొరాంలో కొనుగోలు కేంద్రానికి దొంతినేని పెద్దారావు, ముదిరెడ్డి సునీత, ముదిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అను ముగ్గురు రైతులు కలిసి 678 టిక్కీలు తీసుకురాగా తూకం వేస్తే 271 క్వింటాలు కాగా లారీ నెంబర్ ఏపీ 29 టీబీ 0477 లో లోడ్ చేసి పీఏపల్లి మండలం అంగడిపేట స్టేజీ వద్ద ఉన్న సాయితేజ పార్ బాయిల్డ్ రైస్ మిల్లులో దిగుమతి చేసిన తర్వాత డిండికి చెందిన ఐకేపీ కొనుగోలు కేంద్రం సీఈఓ వంగాల బాల్‌రెడ్డి 271 క్వింటాలకు గాను 20 కింటాలు తూకం, 16 కింటాలు గాను లెస్ కింద తీసివేసి 235 కింటాలు లెక్క చూపి తన స్వలాభం కోసం రైతులను మోసం చేశాడు అని తెలిపారు. రకరకాలుగా రైతులను కొనుగోలు కేంద్రం అధికారులు, మిల్లర్లు, మానసికంగా ఇబ్బందులకు గురిచేయడం జరుగుతుందని అన్నారు. చేసేది ఏమి లేక మిల్లర్లకే రైతులు ధాన్యం అమ్మక తప్పడం లేదన్నారు. సంబంధిత అధికారులు, సీఈఓ దృష్టికి తీసుకువెళ్తే ఇష్ట రాజ్యాంగ ప్రవర్తించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఒక్కో లోడుపై 40 నుండి 60 కేజీల ధాన్యం అధనంగానే మిల్లర్లకు చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అదికారులు కళ్ళు తెరిచి పిల్లలపై చర్యలు తీసుకోవాలని వెంకటయ్య డిమాండ్ చేశారు.

# జర్నలిస్ట్‌పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

దేవరకొండ, జూన్ 24, (ప్రభాతవార్త):



కరీంనగర్ జిల్లా హుజూర్‌నగర్ బీఆర్ఎస్ టీవీ రిపోర్టర్ అజయ్ ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు రాసమల్ల నాగయ్య డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కోదాడ జడ్చర్ల జాతీయ రహదారిపై దర్నా నిర్వహించి దాడికి ప్రధాన కారకుడైన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్దం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్సీ పదవి రద్దుచేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముదిరాజులపై దాడులు చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి రెడ్డి శంకర్, శ్రీను, కోశాధికారి కొప్పెర శ్రీను, జింకల మధు, బాదిక శ్రీను, శంకర్, రాంబాబు, రాము యాదయ్య, శ్రీను, కృష్ణయ్య, జింకల చిన్న, రామలింగం శ్రీను, సంతు, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచులకు రవన్న చేయూత

మఠంపల్లి జూన్ 24 ప్రభాతవార్త

పేదింటి ఆడపడుచుల వివాహ సమయంలో రఘు అన్న చేయూత ద్వారా రూ.25వేల ఆర్థిక సహాయం, పట్టుచీరెవధువుకు రానున్న రోజులలో అందించేందుకు త్వరలోనే ఏర్పాట్లు చేస్తున్నట్లు ఓజో ఫౌండేషన్ నియోజక వర్గ ఇంఛార్జ్ కుక్కల వెంకన్న తెలిపారు. శనివారం మండలకే ంద్రంలోని చినవంగు పరమేశ్వరి వివాహ వేడుకకు హాజరై రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. నూతన వధూవరులను ఆశీర్వదించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు పేదింటి ఆడబిడ్డలకు పెండ్లి కానుకగా ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తున్నారని, నియోజకవర్గ వ్యాప్తంగా వివాహ సమయంలో ఈ ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన అన్నారు. నియోజకవర్గంలో అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నామని, పాఠశాలలు, దేవాలయాల అభివృద్ధికి కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తూ నియోజకవర్గవ్యాప్తంగా అనేక కార్యక్రమాలను చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో రవన్నకు అందరు అండగా ఉండాలని, ఆయనను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓజో ఫౌండేషన్ సభ్యులు పోలంపల్లి నాగేశ్వరరావు, యాసారపు సుధాకర్, బొమ్మకంటి సైదులు, సాయిబాబా, వెంకన్న, వినయ్‌గౌడ్, గురవయ్య, బాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దిమడుగు ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ, జూన్ 24, (ప్రభాతవార్త):



నాగర్‌కర్నూలు జిల్లా మద్దిమడుగు ఆలయంలో శనివారం దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకొని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రతి ఒక్కరు ఆంజనేయస్వామి అనుగ్రహం పొందాలని ఆయన తెలిపారు.

# ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి: ఎస్ఎఫ్ఐ

హాలియా, (ప్రభాతవార్త), జూన్ 24:




ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రించాలని, నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న పాఠశాలల యజమాన్యలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్ డిమాండ్ చేశారు. శనివారం హాలియాలో ఏర్పాటుచేసిన సాగర్ డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్య అందించాలన్నారు. నియోజకవర్గంలో అనేక ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేస్తున్నారని, పాఠశాలల్లో యధేచ్చగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారని నియంత్రించాలన్నారు. జిల్లా, మండల అధికారులు ఫీజులు నియంత్రించకపోతే పాఠశాలల ఎదుట ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 26వ తేదీన జరిగే ఛలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్, పండు, చందు, సాయి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విష్ణుసహస్ర నామపారాయణములు

మేళ్ళచెరువు జూన్ 24 ప్రభాతవార్త

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా విష్ణుసహస్ర నామపారాయణములు, పంచామృత అభిషేకములు, కుంకుమార్చనలు, పల్లకీసేవలు, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమా చార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు.

# బాలికలు సద్వినియోగం చేసుకోవాలి

కొండమల్లేపల్లి, జూన్ 24 ప్రభాతవార్త



బాలికలు,యువతులు, మహిళలపై తరచూ జరుగుతున్న దాడులను అరికట్టాలనే లక్ష్యంలో హైదరాబాద్‌కు చెందిన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన సదస్సును బాలికలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌సి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. శనివారం పాఠశాలలో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా బాలికలు చదువుతో పాటు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని సమాజంలో ఇతరులతో ఎలా మెలగాలి, మాట్లాడాలి, సామాజిక అన్యాయాలను ఎలా ఎదిరించాలి అనే తదితర అంశాలపై సదస్సులో శిక్షణనిచ్చినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. సదస్సు సమన్వయకర్త శ్రీదేవి, సంస్థ ప్రతినిధులు అంకిత, శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు, పిఎం కిసాన్ కోసం రైతులు దరఖాస్తు, ఈకెవైసి చేసుకోవాలి

## మండల వ్యవసాయాధికారి సైదానాయక్

మాడ్గులపల్లి, జూన్ 24 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పంట పెట్టుబడి ఆర్థికసహాయం రైతు బంధు, కేంద్రం అందిస్తున్న పిఎం కిసాన్ కోసం రైతులు దరఖాస్తులు ఈకేవైసి చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుబంధు పథకం కింద అందించే పంట పెట్టుబడి ఆర్థిక సహాయం పొందేందుకు జూన్ 16లోపు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన ప్రతిఒక్కరూ ఈనెల 25 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ పథకం కింద అందించే ఆర్థిక సహాయం పొందేందుకు రైతులు ఈనెల 30వ తేదీ వరకు తప్పనిసరిగా ఈకేవైసి చేసుకోవాలని సూచించారు. ఈకేవైసి చేసుకొని రైతులకు డబ్బులు జమకావని సూచించారు. రైతుబంధు కోసం దరఖాస్తుతోపాటు పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు ఖాతా పుస్తకం, ఆధార్ కార్డుజిరాక్స్‌లతో పాటు సెల్‌ఫోన్ నంబర్‌కు సంబంధించిన ఏఈఓలకు అందజేయాలని ఆయన తెలిపారు. ఈసమావేశంలో లక్ష్మీదిరుమర్తి మాడ్గులపల్లి కన్నెకల్ క్లస్టర్ ఏఈఓలు లావణ్య దేవనాయక్ వేణుగోపాల్ ఉన్నారు.

# చిన్నారుల ఉజ్వల భవిష్యత్తే ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ సభ్యులు పానుగోటి అంజన్‌రావు



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: జిల్లా కేంద్రంలో ఉన్న శిశుగృహ, బాలసదనంలను శనివారం తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ సభ్యులు పానుగోటి అంజన్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా శిశుగృహంలోని శిశువులకు, బాలసదనంలోని బాలికల సంరక్షణ నిమిత్తమై వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను సూచిస్తూ ప్రభుత్వ నుండి వచ్చే ఆదేశాలను తప్పనిసరిగా పాటించవలసిందిగా అధికారులను ఆయన ఆదేశించారు. శిశువు తన తల్లి కడుపులోకి వచ్చినప్పటి నుండి 18 సంవత్సరాలు నిండేంత వరకు ప్రభుత్వమే అన్ని విధాలుగా తోడ్పాటును ఇస్తుందని, దానిలో భాగంగా గర్భవతులకు ఐసిడిఎస్ ద్వారా పౌష్టికాహార పాలు, గుడ్లు, భోజనం ఇస్తూ తల్లి ప్రసవం అనంతరం ప్రభుత్వం నుండి నగదుతోపాటు తల్లికి బిడ్డకు ఇంటి ఆడపడుచుకు ఇచ్చినట్లుగా బట్టలతో కూడిన కెసిఆర్ కిట్లను అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. తదుపరి శిశువులను అన్ని రకాల ప్రొటీన్‌లతో కూడిన బాలామృతంతోపాటు పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలకు వెళ్ళే విద్యార్థులకు సన్న బియ్యంతో కూడిన భోజనం ప్రభుత్వ అందిస్తుందన్నారు. చిన్నారుల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు కల్పిస్తున్నా ఇంకా గ్రామీణ స్థాయిలో ప్రజలలో అవగాహన లోపం కారణంగా ప్రభుత్వ సంక్షేమ అందుకోలేకపోతున్నారని ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్ళే విధంగా అందరూ ప్రజలకు ప్రతి గ్రామంలో గ్రామ స్థాయి కమిటీల ద్వారా అవగాహన కల్పించాల్సిన అవసరం ఇంకా ఉందని ఆయన అన్నారు. మహిళల కోసం సంక్షేమ పథకాలతో పాటు పెళ్లిలకు కళ్యాణలక్ష్మి/ షాధీ ముబారక్ పేరిట వారికి నగదును అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి నుండి సి.హెచ్. కృష్ణయ్య, ఈద భాస్కర్, వి. లక్ష్మీకిరణ్, జిల్లా సంక్షేమ అధికారి కె.వి.కృష్ణవేణి, కోఆర్డినేటర్ కుమారి, ఇ. హరిత, జిల్లా బాలల పరిరక్షణ విభాగ సిబ్బంది కె. గణేష్, యన్. విద్య, సి.హెచ్. నరసింహా రావు, చైల్డ్ లైన్ సిబ్బంది బాలకిషన్, బాలసదనం, శిశుగృహ సిబ్బంది జయమ్మ, దుర్గలు పాల్గొన్నారు.



# అదే జోరు..అంతే అభిమానం..చైతన్య యాత్రలో జనసంద్రమైన తండాలు



త్రిపురారం, జూన్ 24 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, మాయమాటలతో ప్రజల ముందుకు వచ్చే ప్రయత్నాన్ని తిప్పికొట్టేందుకు గిరిజన చైతన్యయాత్ర అని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. ప్రతి తండాకు అండ..మన కాంగ్రెస్ జెండా అనే నినాదంతో చేపట్టిన గిరిజన చైతన్యయాత్రలో భాగంగా శనివారం మండలంలోని రెడ్యాతండా, రాజేంద్రనగర్, అల్వాలపాడ్, సత్యంపాడ్‌తండా, లక్పత్‌తండా, నడివింతండా, గొండితండా, మాటూరులో యాత్ర ముగింపు సందర్భంగా అయన మాట్లాడుతూ గత తొమ్మిది ఏళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా వంచించి, మోసం చేసిందని, అ మోసాలను ప్రజలు గమనించేందుకే వారిని చైతన్య పరిచే కార్యక్రమంలో భాగంగా చేపట్టిన యాత్రకు మీరందిస్తున్న అభిమానం, సహకారం మరువలేనిదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని, అందరి ఆశీర్వాదంతో అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం తెస్తామన్నారు. ప్రతి తండాలో గిరిజనులందరూ దండుగా వచ్చి పూలు చల్లుతూ, కోలాటాలు, గిరిజన సంప్రదాయ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. అంతకు ముందు ఆయా తండాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించి పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధానకార్యదర్శి పున్నా కైలాస్ నేత, పిసిసి సభ్యులు కర్నాటి లింగారెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, యూత్ కాంగ్రెస్, మహిళా, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు రాజా రమేష్‌యాదవ్, గోవగాని మాధవి, అంబటి సోమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్‌నాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, జడ్‌పిటిసిలు ధనావత్ భారతి, నందికొండ రామేశ్వరి, ఎంపిపి అనుముల పాండమ్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, అంకతి సత్యం, నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, చింతల చంద్రారెడ్డి, యడవెల్లి వల్లభరెడ్డి, మైలారుశెట్టి సైదయ్య, పార్టీ మండల అనుబంధ సంఘాల బాధ్యులు పి.వి.రవి, పద్మ, వెంకట్రామానాయక్, సర్పంచులు నామరాజు, నగర గౌతమి, రవినాయక్, వాంకుడోతు లలిత, ఎంపిటిసి గట్లు యాదగిరితో పాటు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు అశేషంగా తరలివచ్చారు.

# ఉస్మానియా నుండి డాక్టరేట్ పొందిన అధ్యాపకురాలు రంజని



నార్కట్‌పల్లి, జూన్ 24 ప్రభాతవార్త : ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ అధ్యాపకురాలు ఆచార్య సి.వి.రంజని పర్యవేక్షణలో "నల్లగొండ జిల్లా పోలీసుల్లో వృత్తిపరమైన స్వీయ ఒత్తిడి అవగాహన" అనే అంశంపై పరిశోధించి పరిశోధన పత్రాన్ని సమర్పించినందుకు గాను మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన బిజినెస్ మేనేజ్మెంట్ అధ్యాపకురాలిగా సేవలందిస్తున్న సి.హెచ్.జ్యోతి ఉస్మానియా విశ్వవిద్యాలయ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు.సూర్యాపేట జిల్లాకు హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామానికి చెందిన జ్యోతి మహాత్మాగాంధి పానగల్లు కళాశాల యందు ఎంబిఏ అభ్యసించి 2010 నుండి కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఎంజియులో అధ్యాపకురాలిగా సేవలందిస్తున్నారు.తన పరిశోధనలో సివిల్, స్పెషల్ పోలీస్ మరియు ఆర్మ్ రిజర్వ్ సిబ్బందితో కలిసి వారు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన ఒత్తిడి, దాని యొక్క ప్రభావం, అధిగమించేందుకు వారు ఎంచుకునే ప్రత్యామ్నాయాలు వంటి అంశాలను పరిశీలించారు. సివిల్ పోలీసులు అత్యధికంగా పని స్వభావం తో ఒత్తిడికి గురవుతున్నట్లు వారితో పోల్చినప్పుడు స్పెషల్ మరియు ఆర్మ్‌డ్ పోలీసులు నిర్దేశిత సమయాల్లో సహచరులతో కొంత నాణ్యమైన సమయాన్ని గడపడం, వారిని ఒత్తిడికి దూరం చేస్తుందని తేల్చిందన్నారు.సిబ్బంది కొరత పని భారం శబ్ద కాలుష్యం అధికంగా ఉన్న ప్రాంతాల్లో డ్యూటీలు, ఒత్తిడికి కారణాలుగా గుర్తించారు.పోలీసుల యొక్క మానసిక ఆరోగ్య స్థితిగతులను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో కౌన్సిలర్ల నియామకాలు, సమస్య ఆధారిత పరిష్కార మార్గాల ద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చునని తెలిపారు.ఈ సందర్భంగా మేనేజ్మెంట్ అధ్యాపకులు అల్వాల రవి, సరిత, డా॥శ్రీలక్ష్మి,డా॥లక్ష్మీప్రభ, డా॥సబీనా హెరాల్డ్ ఇతర అధ్యాపకులు అభినందనలు తెలిపారు.అడిషనల్ డిజిపి అభిలాష బిస్త్ ఐపిఎస్‌కు తన ముఖ్య పరిశోధన అంశాలను జ్యోతి వివరించారు.

# ప్రతి యువతలో దేశభక్తి స్ఫూర్తిని స్వాతంత్ర్యం విలువలను పెంపొందింపచేయాలి




భువనగిరి, ప్రభాతవార్త : యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వంనెహ్రూ యువ కేంద్రం నల్గొండ ఆధ్వర్యంలో యువతకు దేశభక్తి స్ఫూర్తిని, భారత స్వాతంత్ర్యం పోరాటం విలువలను పునఃజీవింపజేయుటకు జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం శనివారం స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా క్రీడల అధికారి ధనుంజనేయులు హాజరయ్యారు. పర్యావరణ వేత్త సురేష్ గుప్త అతిధిగా కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. భారత స్వాతంత్ర్యం 75వ వార్షికోత్సవ వేడుకలను ఉద్దేశించి యువ కళాకారులు, రచయితలు, ఫోటోగ్రాఫర్‌లు, వక్తలు, సాంప్రదాయ కళాకారులు తమ ప్రతిభను వ్యక్తీకరించడానికి ఇది ఒక అమూల్యమైనఅవకాశమని తెలిపారు. ప్రతి ఈవెంట్‌కు మొదటి, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు ప్రశంసపత్రాలు అందజేశారు. భారతదేశ పౌరుల కర్తవ్యభావం అనే అంశంపై యంగ్ ఆర్టిస్ట్స్ టాలెంట్ హంట్ - పెయింటింగ్, యువ రచయితల టాలెంట్ హంట్ - పద్యము, ఫోటోగ్రఫీ టాలెంట్ హంట్, డిక్లమేషన్ (వక్తృత్వ) టాలెంట్ హంట్ కల్చరల్ ఫెస్టివల్ - (గ్రూప్ ఈవెంట్స్) పోటీలు నిర్వహించడం జరిగింది. భోంగిర్ 15 నుండి 29 సంవత్సరాల వయస్సు గల యువత ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా నెహ్రూ యువ కేంద్రం ఆఫీసర్ ప్రవీణ్‌సింగ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి.పాపిరెడ్డి, ఈటీ లెక్చరర్ కిష్టయ్య, నవభారత్ యూత్ అధ్యక్షులు సరగడ కరుణ్, కొండ నాయక్, అంబేద్కర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో దోపిడిని అరికట్టాలి

## సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నల్ల వెంకటయ్య



దేవరకొండ, జూన్ 24, ప్రభాతవార్త : నియోజకవర్గంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలులో అధికారులు దోపిడికి పాల్పడుతూ రైతులను నిలువున దోచుకుంటున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వెంకటయ్య అన్నారు. శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రైతులు పండించిన ధాన్యమును కొనుగోలు కేంద్రం ద్వారా తెలిపారు. రైతులు పండించిన ధాన్యమును కొనుగోలు కేంద్రం ద్వారా మిల్లర్లు దిగుమతి చేసుకుంటూ ఒక్కో దాన్యం బస్తాపై మూడు కేజీల వరకు కోత విధిస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని మండిపడ్డారు. ఇదేమిటని ప్రశ్నిస్తే తాలు, తడిసినవడ్లు, తరుగు పేరుతో కొర్రీలు పెడుతూ రైతులను నిలువునా దోచుకుంటున్నారని తెలిపారు. డిండి మండలం టిగౌరారంలో కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న తతంగం రైతుల పాటిట శాపంగా మారిందని పేర్కొన్నారు. సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడంతో రైతులు పండించిన దాన్యాన్ని కేంద్రానికి తీసుకువస్తే అధికారులు మోసాలకు పాల్పడుతూ రైతులను నట్టేట ముంచుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. దిండి మండలం టీగౌరారం కొనుగోలు కేంద్రానికి దొంతినేని పెద్దారావు, ముదిరెడ్డి సునీత, ముదిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అను ముగ్గురు రైతులు కలిసి 678 టిక్కీలు తీసుకురాగా తూకం వేస్తే 271 క్వింటాలు కాగా లారీ నెంబర్ ఏపీ 29 టీబీ 0477 లో లోడ్ చేసి పీఏపల్లి మండలం అంగడిపేట స్టేజి వద్ద ఉన్న సాయితేజ పార్ బాయిల్డ్ రైస్ మిల్లులో దిగుమతి చేసిన తర్వాత డిండికి చెందిన ఐకేపీ కొనుగోలు కేంద్రం సీఈఓ వంగాల బాల్‌రెడ్డి 271 క్వింటాలుకు గాను 20 కింటాలు తూకం, 16 కింటాలు గాను లెస్ కింద తీసివేసి 235 కింటాలు లెక్క చూపి తన స్వలాభం కోసం రైతులను మోసం చేశాడు అని తెలిపారు. రకరకాలుగా రైతులను కొనుగోలు కేంద్రం అధికారులు, మిల్లర్లు, మానసికంగా ఇబ్బందులకు గురిచేయడం జరుగుతుందని అన్నారు. చేసేది ఏమి లేక మిల్లర్లకే రైతులు ధాన్యం అమ్మక తప్పడం లేదన్నారు. సంబంధిత అధికారులు, సీఈఓ దృష్టికి తీసుకువెళ్తే ఇష్ట రాజ్యాంగ ప్రవర్తించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఒక్కో లోడుపై 40 నుండి 60 కేజీల ధాన్యం అదనంగానే మిల్లర్లకు చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కళ్లు తెరిచి పిల్లలపై చర్యలు తీసుకోవాలని వెంకటయ్య డిమాండ్ చేశారు.

# వాసవి వనితాక్లబ్‌ల సేవలు అద్భుతం

*నేరేడుచర్లటౌన్ జూన్ 24 ప్రభాతవార్త*





వాసవి వనితాక్లబ్‌లు సమాజంలోని అన్ని వర్గాలకు అందిస్తున్న సేవలు అద్భుతమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్‌ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గ్రంధి నర్సింహారావు, వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్ నంబూరివెంకట పద్మజలు అన్నారు. శనివారం నేరేడుచర్లలోని శివాలయంలో వాసవి వనితా క్లబ్‌ల ఉదయాస్తమాన సేవలలో భాగంగా రైతుబంధుపేరుతో రైతులకు ఎరువుల పంపిణీ, రక్షకమిత్ర పేరుతో సైనికులు, పోలీస్‌సిబ్బందికి సన్మానం, ఆర్యవైశ్య నేస్తం పేరుతో పేద కుటుంబాలకు బియ్యం, పచారిసామాను, పేద మహిళలకు చీరెలు, పురుషుల కు పంచెలు, ప్రాధమిక పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్‌లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిర్శించర్లకు భగవద్గీతను, శాశ్వత పథకంకింద సిమెంట్ బెంచీలను పంపిణీ చేసి మొక్కలు నాటి ఆషాఢం సందర్బంగా మహిళలకు గోరింటాకు వేడుకలు నిర్వహించిన సందర్బంగా మాట్లాడుతూ నేరేడుచర్ల వాసవి వనితాక్లబ్‌లు జిల్లాలోనే అత్యధిక సేవల చేస్తూ మన్ననలు పొందుతుందన్నారు. వాసవి క్లబ్ నిర్దేశించిన కార్యక్రమాలే కాకుండా సమాజానికి అవసరమైన ఇతర సేవలను నిరంతరంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజనల్ ఛైర్మన్ రాయపూడి భవాని, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గైడ్ గరిణె అరుణ, రీజనల్ సెక్రటరీ పి.పద్మావతి, జోన్ ఛైర్మన్ భువనగిరి లావణ్య, ఆర్‌ఈసి వీరవెల్లి పద్మావతి, వాసవి వనితాక్లబ్‌ల అధ్యక్షులు,కార్యదర్శులు, కోశాధికారులు కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత, గజ్జెల కోటేశ్వరరావు, పోలిశెట్టి సంధ్య, పోలిశెట్టి అశోక్, ఈగా భాగ్యలక్ష్మి, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కందిబండ వాసంతి, మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, గోళ్ల సుధాకర్, ఊటూరి నటరాజ్, పాల్వాయి గోపాలకృష్ణ, తడకమళ్ల పరమేశం, మాశెట్టి లక్ష్మయ్య, గుండా సత్యనారాయణ, పొలిశెట్టి వినయ్, మాశెట్టి మోహన్, మాశెట్టి సైదయ్య, రాచకొండ నాగేందర్, వి.కోటేశ్వరరావు,కందిబండ నాగేశ్వర రావు, కందిబండ సురేష్, ఇందిర, సువర్ణ, గెల్లి మహలక్ష్మి, కందిబండ నర్మద, శోభ, జ్యోతి, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## రూ.లక్ష రుణమాఫీ ఒకే విడతలో అమలు చేయాలి


*నేరేడుచర్లరూరల్ జూన్ 24 ప్రభాతవార్త*



బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ప్రకటించిన రూ.లక్ష రుణమాఫీని ఒకే విడతలో అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను డిమాండ్ చేశారు. శనివారం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలో నిర్వహించిన సిపిఎం మండల కమిటి సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం రెండవసారి అధికారంలోవచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం నేటికి రుణమాఫీ చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ కాకపోవడంతో రైతులకు బ్యాంక్ లు నూతనంగా రుణాలు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటి సభ్యులు మద్రి నాగేశ్వరరావు, కట్ల మధుబాబు, అల్వాల శ్రీధర్, బుడిగె ధనుంజయ్‌గౌడ్, పాలకూర రాములమ్మ, మచ్చ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానం శాంతినిస్తుంది: పల్లపు బుద్దుడు

*చిట్యాల రూరల్, జూన్ 24 ప్రభాతవార్త*



ధ్యానం శాంతిని ఇస్తుందని, బావోద్వేగాలను సమతుల్యం చేయడంలోనూ సహాయ పడుతుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్దుడు అన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ పౌండేషన్ వ్యవస్థాపకులు, శ్రీశ్రీ రవిశంకర్ గురూజి బెంగుళూరులోని తన ఆశ్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, చిట్యాల మండలానికి చెందిన ఆ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్దుడు పాల్గొన్నారు. ఈ సందర్బంగా రవిశంకర్ గురూజి మాట్లాడుతూ హర్ ఘర్ ధ్యాన్ మిషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ సుదర్శన క్రియ, యోగా, ప్రాణాయామం, బ్రసిక, శ్వాస తీసుకునే పద్దతులతో పాటు ధ్యానం గురించి తెలియజేస్తూ విశ్వశాంతి చేకూరే విధంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ సభ్యులు కృషి చేయాలని తెలిపారు. న్యూక్లియర్ కుటుంబాలు పెరగడం, సాంకేతికత అభివృద్ది చెందడంతో ప్రజలు ఒంటరిగా జీవిస్తున్నారన్నారు. జీవనశైలి మార్పులు ప్రజల్లో ఒత్తిడిని పెంచుతున్నాయని, వీటిని తగ్గించేందుకు ధ్యానం ఎంతగానో ఉపయోగ పడుతుందని, దీనిని ప్రతి ఒక్కరూ చేసేలా కృషి చేయాలన్నారు. గ్రామాల్లోని రైతులు, మహిళలు, విద్యార్థులు, యువత, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని భాగసామ్యం చేయాలని, అందరికీ ఆరోగ్యం, ఆనందం కలిగే విధంగా ధ్యానం అందించాలన్నారు. నల్లగొండ జిల్లాలో ప్రతినిత్యం హ్యాపీనెస్ కోర్సు నిర్వహిస్తున్న జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్దుడును ఆయన పూలమాలతో సత్కరించి అభినందించి ఆశీర్వదించారు. త్వరలోనే నల్లగొండ జిల్లాలో రవిశంకర్ గురూజి పర్యటించడానికి వస్తారని చెప్పినట్లు బుద్దుడు తెలిపారు. రవిశంకర్ గురూజిని కలిసి మాట్లాడే అవకాశం కల్పించిన శ్రీనివాస రావుకు బుద్దుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్, నాయకులు గంజి గోవర్ధన్, మాస శ్రీనివాస్, రావుల వెంకన్న, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు పాకాల దినేష్, పాకాల సత్యనారాయణ, మద్ది హరీష్‌రెడ్డి, సిద్దగాని అశోక్‌గౌడ్, బల్గూరి సైదులు, పల్లపు రాకేష్, పల్లపు సాయి, సారంగపాణి, అమరోజు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా శేపూరి రవీందర్


*చిట్యాల, జూన్ 24 ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా చిట్యాలకు చెందిన శేపూరి రవీందర్‌ను నియమించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ రవీందర్‌కు అందజేశారు. ఈ సందర్బంగా రవీందర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు ఉంచిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, పివి శ్యాంసుందర్‌రావులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, నాయకులకు, కార్యకర్తలు, ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. రవీందర్ నియామకంపై పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లపు బుద్దుడు, పట్టణ కార్యదర్శి గంజి గోవర్ధన్‌లు హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

*నూతనకల్ 24 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని టిపిసిసి ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ సూచనల మేరకు ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్ ఆదేశాల మేరకు వివిధ గ్రామాల గ్రామ కమిటీలతో పాటు రాజీవ్ క్విజ్ కాంపిటిషన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, కృష్ణారెడ్డి, రంగయ్య, గణేష్ యాదవ్, వెంకటేష్, శ్రీను, అశోక్, ఉప్పల శ్రీను, శ్రావణ్, మహేష్‌చ వంశీ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

*ప్రభాతవార్త, సూర్యాపేట*

నూతన సమీకృత కలెక్టరేట్ పనులను పది రోజుల్లో పూర్తి చేయాలని ఆర్అండ్‌బి ఇంజనీర్ ఇన్ చీఫ్ గణపతిరెడ్డి సంబంధిత అధికారులు, గుత్తేదారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని కుడకుడలో నూతన సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రహరీ గోడ, రోడ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని, చుట్టూ గ్రీనరీ ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా వాటర్ ఫౌంటేషన్ పనుల గురించి వాకబు చేశారు. ఎక్కువ సంఖ్యలో వర్కర్సును పెంచి అన్ని పనులను పది రోజుల్లో పూర్తయ్యేలా వేగవంతం చేయాలని, అలాగే పనులలో జాప్యం రాకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఈ సందర్బంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ నర్సింహానాయక్, ఈఈ యాకూబ్, గుత్తేదారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కమర్షియల్ జోన్ నుండి రెసిడెన్షియల్‌కు మార్చాలి

*చిట్యాల, జూన్ 24 ప్రభాతవార్త*

మున్సిపాలిటీలోని 635 సర్వే నెంబరులో ఉన్నటువంటి ఇండ్ల స్థలాలను కమర్షియల్ జోన్ నుండి రెసిడెన్షియల్ జోన్‌కు మార్చాలని బిజెపి జిల్లా నాయకుడు చికిలంమెట్ల అశోక్ డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ 635 సర్వే నెంబర్‌తో పాటు జాతీయ రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన వెంచర్లలో ఇండ్ల స్థలాలను కమర్షియల్ జోన్‌కు మార్చడం వలన ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇవ్వకపోవడంతో మధ్య, పేద తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు పాత మాస్టర్ ప్లాన్ కమర్షియల్ జోన్ నుండి తొలగించి కొత్త మాస్టర్ ప్లాన్‌ను ఏర్పాటు చేసి అనుమతులు ఇవ్వాలని ఆయన కోరారు.

## రైతుబంధు కోసం ధరఖాస్తు చేసుకోవాలి

*చిట్యాల, జూన్ 24 ప్రభాతవార్త*

ఈ ఏడాది జూన్ 18 వరకు పట్టాదార్ పాస్‌పుస్తకాలు పొందిన రైతులు రైతుబంధు పథకం కోసం ధరఖాస్తు చేసుకోవచ్చని మండల వ్యవసాయాధికారి పగిడిమర్రి గిరిబాబు తెలిపారు. గతంలో రైతుబంధు పొందిన వారు ధరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, రైతుబంధు ఇప్పటి వరకు పొందని వారు జూలై 2వ తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కొత్త పాస్‌బుక్ వచ్చిన రైతులు భూమి పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్‌లతో ధరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

# మండల వాసికి అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ అవార్డు

**పెన్‌పహాడ్, జూన్ 24, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామానికి చెందిన ప్రముఖ ఫోటో గ్రాఫర్ వాస శ్రీనివాస్‌కు అంతర్జాతీయ ఫోటో గ్రాఫర్ అవార్డు దక్కింది శనివారం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 18, 19, 20 తేదీల్లో మూడురోజుల పాటు కేరళలో జరిగిన హుస్సేన్ ఖాన్ అంతర్జాతీయ వర్క్ షాపులో ఖుదా ఖాళి, కేరళ కల్చరల్, బ్యాక్ వాటర్పై తీసిన ఫోటోల్లో శ్రీనివాస్ ఫోటో ఎపికైందని ప్యాక్టి నిర్వాహకులు హుస్సేన్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన స్పాట్ కాంపిటేషన్ పోటీలకు వివిధ రాష్ట్రాల నుండి 33 మంది ప్రముఖ ఫోటో గ్రాపర్లు పాల్గొన్నారని తెలిపారు. దింతో పాటు ఫోటో గ్రాపి పితమహులు బండి రాజన్ బాబు మెమోరియల్ గోల్డ్ మెడల్ అవార్డును కూడా శ్రీనివాస్ గెలుపొందినట్లు తెలియజేశారు. గతంలో కూడా అనేక సార్లు జాతీయ స్థాయి అవార్డులను శ్రీనివాస్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఫోటో గ్రాపర్ అసోసియేషన్, తోటి ఫోటో గ్రాపర్లు, స్నేహితులు, బంధువులు, గ్రామ ప్రజలు శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**వేములపల్లి, జూన్ 24 ప్రభాతవార్త**



వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన వల్లమల్ల అంజమ్మ, ఎలగబోయిన జానకమ్మలు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే కావడంతో వేములపల్లి వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధనశశిధర్ రెడ్డిల సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధికి ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సి అలుగుబెల్లి నర్సిరెడ్డి కృషితో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వల్లమల్ల అంజమ్మకు రూ.39వేలు, ఎలగబోయిన జానకమ్మకు రూ.15వేలు మంజూరు కావడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక సహాయం చెక్కులను శనివారం వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధనిశశిధర్ రెడ్డి, స్థానిక పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామశాఖ కార్యదర్శి బొమ్మగాని ఎల్లయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి వల్లమల్ల ఎల్లయ్య వ్యవసాయ సంఘం మండల కార్యదర్శి రెమిడాల బిక్షం,సిపిఎం నాయకులు బొమ్మగాని వెంకటయ్య, వడ్డేగాని సైదులు, భారీ వెంకన్న, ఎలగబోయిన లింగయ్య, గెండెల వీరయ్య, ఎలబోయిన నాగయ్య, ఈట చంద్రయ్య, వల్లమల్ల దాసు, ఉయ్యాల వెంకన్న, దాసరి మల్లేష్, ప్రభాకర తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు సేవ చేయడమే సంఘమిత్ర సమితి లక్ష్యం: బోట్ల సంపత్

**ఆలేరు, జూన్ 24, ప్రభాతవార్త:**



నిరుపేద కుటుంబాలు సేవ చేయడమే సంఘమిత్ర లక్ష్యమని సంఘమిత్ర సేవా సమితి అద్యక్షులు బోట్ల సంపత్ తెలిపారు. శనివారం పట్టణ కేంద్రంలో పట్టణ కేంద్రానికి కుడుదల బాగ్యలక్ష్మి సంగమిత్ర సేవా సమితి ఆద్వర్యంలో పదివేల రూపాయల విలువ గల కుట్టు మిషన్‌ని పంపిణీ చేశారు. అనంతరం బోట్ల సంపత్ మాట్లాడుతూ సంఘమిత్ర సేవా సమితి ధ్వరా ఆర్థికంగా వెనుక బడిన వారిని గుర్తించి వారికి ఉపాది కల్పించడంలో ముందుంటుందని దీని ద్వారా ఉపాది పొంది ఆర్థికంగా ఎదగాలని లబ్దిదారులకు సూచించారు. రాబోయే కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి మరింత మందికి ఉపాది కల్పిస్తూ కల్పిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఐదవ వార్డు కౌన్సిలర్ సంగు భూపతి, సంఘమిత్ర సేవా సమితి కార్యదర్శి కంతుల శంకర్, పులిపలుపుల మహేష్, వడ్డెమాను కిషన్ తునికి దశరథ, కల్లెం రాజు, బింగి బాను కొత్త చంద్రశేఖర్, చిట్టిమిళ్ల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన వైస్ చైర్మన్, డైరెక్టర్లకు ఘనంగా సన్మానం

**ఆలేరు, జూన్ 24, ప్రభాతవార్త:**



ఆలేరు వ్యవసాయ మార్కెట్ నూతన నియమితులైన కమిటీకి సూర్యోదయ వాకర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం రోజున స్థానిక పాల సెంటర్ ఆవరణంలో మార్కెట్ వైస్ చైర్మన్‌గా పోరెడ్డి శ్రీనివాస్, డైరెక్టర్లుగా నియమితులైన ట్రేడర్స్ కోటాలో ఇల్లందుల మల్లేష్‌గౌడ్ పాసికంటి శ్రీనివాస్, కుండే సంతప్, పత్తి వెంకటేష్, వారిని శాలువాలతో సన్మానించి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్‌గౌడ్, సింగల్ విండో డైరెక్టర్ కట్టె గుమ్మల సాగర్‌రెడ్డి, వ్యవసాయ రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి మంగ నరసింహులు, మాజీ పట్టణ అద్యక్షులు మొరిగాడి వెంకటేష్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, ఆలేరు మాజీ సర్పంచ్ దాసి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయి యువతను ప్రోత్సహించాలి: డివైఎఫ్ఐ, ఎస్ఎన్ఐ

**ఆలేరు, జూన్ 24, ప్రభాతవార్త:**



గ్రామీణ స్థాయి యువతను ప్రోత్సహించాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెన్న రాజేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్‌లు అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో ఎస్ఎస్‌కేవి విద్యాలయంలో జరిగిన సన్మాన సభకు ముఖ్యఅతిథిగా బండి రాజుల శంకర్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత ఉన్నత చదువులకు వెల్లి తల్లిదండ్రులక మంచి పేరు తేవాలని విద్యా వ్యవస్థలో అనేక రకాలైనటువంటి వ్యవస్థ ఉన్నప్పటికీ వైద్యం అనేది సేవా దు:ఖంతో కోరుకున్నదని సమాజంలో కింది స్థాయి నుండి పైకి వచ్చిన వారు వైద్య వృత్తిలో మంచి గుర్తింపు తీసుకొచ్చే అవకాశం ఉందని అంతేకాకుండా ఈ వృత్తిలో మహిళలు ఎంతో నైపుణ్యాం ప్రదర్శించి సేవా దృక్పథం ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ తరిగొప్పుల రమేస్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బువనగిరి గణేష్, డివైఎఫ్ఐ జిల్ల కమిటీ సభ్యులు వడ్డేమాన్ విప్లవ్ డివైఎఫ్ నాయకులు ఎక్కాల్ దేవ్ బాస్కర్, పాఠశాల ఉపాధ్యాయులు జయమ్మ వాణిశ్రీ, అన్నపూర్ణ ప్రసన్న లక్ష్మీ సిద్దులు బీమేష్ పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# చల్లూరులో పాక్షికంగా హనుమాన్ ఆలయం ధ్వంసం

**రాజాపేట ప్రభాతవార్త:**



మండలంలోని చల్లూరు గ్రామంలోని హనుమాన్ ఆలయం పాక్షికంగా ధ్వంసం అయింది. శనివారం ఉదయం గ్రామస్తులు ఈ విషయాన్ని గమనించారు. శుక్రవారం రాత్రి ఈ సంఘటన జరిగినట్లు చెబుతున్నారు. గుడిలో చోరీ కోసం ఈ ఘాతుకానికి పాల్పడ్డారా అనే విషయంపై విహెచ్‌పి కార్యకర్తలు ఆందోళన చెందుతూ సిసి ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. కాగా అర్ధరాత్రి ట్రాక్టర్‌ను రివర్స్ తీసుకునే క్రమంలో ఆలయం గోడ కూలిపోయి ఉండొచ్చు అనే అనుమానాలు కొందరు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ఈ విషయంపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# బిజేపీ నాయకుడికి ఆర్థిక సహాయం అందజేసిన బిజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సుభాష్‌రెడ్డి

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



తుర్కపల్లి బిజేపీ మండల సీనియర్ నాయకులు ఔషగాని రాములు ఆరోగ్యం బాగా లేనందున బిజేపీ జిల్లా ఉపాధ్యక్షులు తుర్కపల్లి మండలం ఇంచార్జ్ మాదిరెడ్డి సుభాష్‌రెడ్డి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యద్శి పెండెం నర్సింహులు, బొమ్మలరామారం మండల ఇంచార్జ్ ధాన్యబోయిన సత్యనారాయణ, సీనియర్ నాయకులు పడాల శ్రీనివాస్‌పటేల్, బిజేవైఎం జిల్లా సెక్రటరి ఏడుముల్ల ఆంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులురాగుల శేఖర్, బిజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మేకల పాండుయాదవ్, సిద్దెంకి మురళి, కందుకూరి వేణు, బబ్బురి రాజయ్య, ఔషగాని కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ఆలేరు, జూన్ 24, ప్రభాతవార్త:**



ఆలేరు మండల కేంద్రంలో కొల్లూరు గ్రామానికి చెందిన ఆలేరు మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి కటిక వెంకటేష్ కుమారుడు కటిక సాయి తేజ ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన సంఘటన తెలుసుకొని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధాగాని హరిశంకర్‌గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు రూరల్ మండల బీజేపీ అధ్యక్షులు దూసరి రాఘవేంద్ర, మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి శ్రీ మిట్టపల్లి బాస్కర్, మండల కిసాన్ మెర్చా అధ్యక్షులు శ్రీ కాంద్రోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రేణికుంటలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని రేణికుంట గ్రామంలో 102వ బూతులో సంపర్కం అభియాన్‌లో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి 9 సంవత్సరాల నరేంద్ర మోడీ సుపరిపాలన కేంద్రం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బూరుగు శేఖర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు ఐరన శ్రీధర్, బూత్ అధ్యక్షులు రేగొండ మాధవులు, బండి సిద్ధులు, క్రరీ శ్రీశైలం, సిల్వర్ ఆంజనేయులు, గొర్రె బాను, మహిళా మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మండల కో.ఆప్షన్ సభ్యులు

గుండాల, ప్రభాతవార్త :



మండలం కో.ఆప్షన్ సభ్యులు సీనియర్ బీఆర్ఎస్ నాయకులు ఎం.డీ.శర్ఫోద్దిన్ భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, పీసీసీ సభ్యులు అండెం సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షంగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరసరపు యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరి రాంరెడ్డి, నాయకులు కోలుకొండ యాదగిరి, తుమ్మ డెన్నిస్‌రెడ్డి, కుమ్మరికుంట్ల రాజారత్నం, డా.వెంకన్న, రవికుమార్, కోర్న నగేష్, పొన్నాగాని నారాయణ, కొడపర్తి భాస్కర్, ఎం.డీ.షీరాజ్ అన్నేపర్తి యాదగిరి, ఎం.డీ.ఇర్ఫాన్, జిట్ట అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం బంద్

వలిగొండ, ప్రభాతవార్త :

మండలంలో గొపరాజు పల్లిలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్ధులకు మధ్యాహ్న భోజన బంద్ చేశారు. దీనికై వివరాలు కోరగా విద్యార్ధులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసేందుకు విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున ఏర్పాటు చేయడానికి కుదరడం లేదని ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి శనివారం తెలియజేశారు.

# మనస్థాపానికి గురై పురుగుల మందు సేవించిన వ్యక్తి

వలిగొండ, ప్రభాతవార్త :



మండలంలో ఆరూర్‌కు చెందిన చిలుకమర్రి సత్యఅన్నదముల మధ్య భూతగాధాలో మనస్థాపానికి గురై స్థితిలోకి వెళ్లగా గమనించిన కుటుంబసభ్యులు 108 వాహనంలో ఎక్కువగా భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు.

# పాడి కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవి నుండి బర్తరఫ్ చేయాలి

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

ముదిరాజ్‌లపైన అనుచిత వాఖ్యలు చేసిన పాడి కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకుని ఎమ్మెల్సీ నుండి భర్తరఫ్ చేయాలని ముదిరాజ్‌లకు భేషరత్తుగా తప్పు అయ్యిందని ఒప్పుకొని క్షమాపణ చెప్పాలని కోరుతూ ముదిరాజ్‌లను ఎవ్వరూ తప్పుగా మాట్లాడిన వారికి ముదిరాజ్ సమాజం, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జిల్లా, మండల నాయకుల తగిన బుద్ధి చెపుతారని ఆయా సంఘాల నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శెట్టి శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు గుండ్ల భాస్కర్, మండల యువజన అధ్యక్షులు సొఒప్పలి పాండు, మండల మత్స్యపారిశ్రామిక సహకార సంఘం కార్యదర్శి జినుకల భాస్యయ్య, ఉపాధ్యక్షులు బాడే బాలరాజు, కోశాధికారి పొలమేని భాస్కర్‌రాజు, పట్టణ ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షులు జినుకల కుమార్, వనం వెంకటయ్య, పీ.యాదయ్య, చింతలరాంభద్రం, పొనమేని దర్శన్, జినుకల శ్రీశైలం, జినుకల సురేష్, బాడే దేవేందర్, బాడే కిరణ్, చెక్క యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



# బాలికల ఉన్నత పాఠశాలలో ఉచిత బస్ పాసుల పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఉచిత బస్ పాస్‌లను విద్యార్ధినిలకు అందజేశారు. కొండారెడ్డి చెరువు, పుట్టగూడెం, నర్సాపూర్, కాల్వపల్లి విద్యార్ధినీలకు యాదగిరిగుట్ట డిపో నుండి శ్రీనివాస విద్యార్ధినీలకు అందించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లెమాల తెలిపారు.

# అన్యాక్రాంతమైన మున్సిపల్ భూమిలను స్వాధీనం చేసుకోండి

## -కాంగ్రెస్ కోర్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్‌కు వినతి

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

అన్యాక్రాంత అయిన మున్సిపల్ స్థలం అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి తిరిగి మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకోవాలని కాంగ్రెస్ కోర్ కమిటీ భూధాన్‌పోచంపల్లి పట్టణ కమిటీ కమిటీ ఆద్వర్యంలో శనివారం మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. భూధాన్‌పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని 707/పీ, 712/పీ, 713/పీ, 714/పీ, 716/పీ 717పీ, 718పీ గల సర్వే నెంబర్‌లలో శ్రీమిత్ర ఎస్టేట్ వారి పలాడీయ వెంచర్ వేయడం జరిగిందని, అందులో ఓపెన్ స్థలం మున్సిపాలిటీ కేటాయించిన స్థలం 4.81 సెంట్లు అన్యాక్రాంతం అయ్యిందని, అందులో అక్రమార్కులు 100 గజాల చొప్పున సుమారు 203 ప్లాట్స్ చేసి విక్రయాలు జరుపుతున్నారని, కావున ఆ స్థలం యొక్క అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి మున్సిపాలిటీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. శ్రీమిత్రలోని సాయినాథలో 7032 గజాల మున్సిపల్ స్థలం అక్రమార్కులు అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న తరువాత



రద్దు అయిన స్థలం కూడా మున్సిపాలిటీ రిజిస్ట్రేషన్ చేసుకుని మున్సిపాలిటీ స్వాధీనం చేసుకోవాలని, శ్రీమిత్రలోని 24110 మున్సిపల్ స్థలం సబ్ రిజిష్టర్ హోల్డ్ పెట్టిన మొత్తం స్థలం కూడా మున్సిపల్ రిజిస్ట్రేషన్ చేసుకుని స్వాధీనం చేసుకోవాలని, ఇంకా ఎక్కడెక్కడ మున్సిపల్ స్థలాలు ఉన్నాయో వాటిని గుర్తించి ఆ స్థలాలు కూడా మున్సిపల్ రిజిస్ట్రేషన్ చేసుకుని స్వాధీనం చేసుకోవాలని ఆ వినతిపత్రం ద్వారా కోరినట్లు తెలిపారు..

# ఆలయ ధ్వంసంకు బాధ్యులైన వారిపై చర్యకు వీహెచ్‌పీ డిమాండ్

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంఒలని చల్లూరు గ్రామంలోని పురాతన హనుమాన్ దేవాలయంపై గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడం జరిగిందని ఆరోపిస్తూ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో దేవాలయాన్ని శనివరాం సందర్శించారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించి నిరసన తెలిపి పోలీసులకు సమాచారం అందజేశారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న ముఠాలను వెంటనే గుర్తించి పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలని బజరంగ్ధళ్ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో బీహెచ్‌పీ జిల్లా ప్రచార ప్రముఖ్ పోచంగాళ్ల బాబు, భజరంగ్ దళ్ జిల్లా గోరక్ష ప్రముఖ్ మార్క శ్రవణ్, రాజాపేట మండల సంయోజక్ సట్టు నాని, సహసంయోజక్ కోయ అమర్‌నాథ్, చింటూ, సందీప్, వినయ్, వీహెచ్‌పీ మండల అధ్యక్షులు బోగ జ్ఞానేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాల నడుమ ప్రెషర్స్‌డే వేడుకలు

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

భూధాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో శనివారం నూతనంగా ప్రవేశించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రెషర్స్‌డే సుస్వాగత కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా స్కూల్‌లో చేరిన విద్యార్థులకు పూర్వ విద్యార్థులకు పుష్పగుచ్చా అందించి సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ప్రిన్సిపల్ వంగూరి పాండువిశ్వనాథం మాట్లాడుతూ .. పాఠశాల నిర్వహణలో గత సంవత్సరం 2023 -2024న నూతన విద్యా సంవత్సరం తేడాలను తెలియపరుస్తూ



అందరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, స్వాతి, పాషా, దయాకర్, భాను, సంధ్యారాణి, లావణ్య, ప్రియాంక, సుమలత, సరిత, లలిత, నాగమణి, స్వాతి, రజిత, లత, తదితరులు పాల్గొన్నారు.

## వేద వైదిక విభూషణ రత్న నంది అవార్డు గ్రహీత చంద్రశేఖర శాస్త్రిసీకి ఘన సన్మానం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

హైదరాబాద్‌లో ఇటీవల శ్రీ త్రినయన కళా సాంస్కృతిక కళా నిలయం వారిచే నంది పురస్కారం అందుకున్న మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా దేవాలయం అర్చకులు చంద్రశేఖర శాస్త్రికి స్థానిక సర్పంచ్ జెన్నాయికోడే నగేష్ శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శ్రీ త్రినయన సాంస్కృతిక కళా నిలయం హైదరాబాద్ వారు తెలంగాణ సారస్వత పరిషత్ వేదికగా రాష్ట్ర వ్యాప్తంగా విశేష సేవలు అందించిన వేద పండితులకు, జ్యోతిష్య పండితులకు వాస్తు పండితులకు, సంగీత కళాకారులకు నంది పురస్కారం, విశేష సన్మానం మంగళవారం నిర్వహించగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం ఆత్మకూరు గ్రామస్థాయి బాబా అర్చకులు గ్రామ సాయిబాబా అర్చకులు చంద్రశేఖర శాస్త్రికి మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా నంది పురస్కారం విశేష సన్మానం దక్కడం రాజధాని హైదరాబాద్ నగరంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు పేరు ఉచ్ఛరించబడడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వారికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్, వార్డు సభ్యులు బొబ్బల అంజిరెడ్డి, ఎలిమినేటి మురళి, నాయకులు పంజాల నర్సయ్య, గుండేగాని ఐలయ్య, మురారిశెట్టి మల్లేశం, ఎద్దు వెంకటేశ్వర్లు, పోతగాని మల్లేశం, పాశం అనంతరెడ్డి, రంగ శ్రీను, ఎలగందుల శ్రీను, తవిటి వెంకటేశ్వర్లు, తొండల అనిల్, గుండేగాని కిరణ్, లోడి మహేష్, పైళ్ల మహేష్, చేపూరి సాయి సోమేశ్వర్, దిగోజు భరత్ తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పాడి కౌశిక్‌రెడ్డి శవయాత్ర

బొమ్మలరామారం, ప్రభాతవార్త :



ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శనివారం పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ముదిరాజ్ సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తూ పాడి కౌశిక్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బొమ్మలరామారం ముదిరాజ్ మహాసభ తీవ్రంగా ఖండించింది. అంతేకాకుండా పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను శవయాత్రతో ఊరేగింపు చేసి మండల కేంద్రంలోని చౌరస్తాలో ఆయన దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ నాయకులు వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త ::

ఈ నెల 22వ తేదీన హుజురాబాద్ అజయ్ ముదిరాజ్ అనే జర్నలిస్టును ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అతని అనుచరులు కిడ్నాప్ చేసి బూతులు తిడుతూ ముదిరాజ్ కులాన్ని దూషిస్తూ కొట్టడం జరిగిందని, ఈ ఘటనకు నిరసనగా యాదగిరిగుట్టలో ముదిరాజ్ కులసంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. అదేవిధంగా ర్యాలీ నిర్వహించి స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వంగపల్లి అరుణ్, ప్రధాన కార్యదర్శి ఆకుల గరిబాబు, పల్లెపాటి రాంనర్సయ్య, ఆకావరం క్రిష్ణ, వంగ నరేందర్, పుప్పల వెంకటేష్, బరిగె నర్సింహా, బరిగె రాజు, బరిగె సురేష్, నీల గంగారామ్, బరిగె జాని, ఎల్.ఎన్.రావు, చండిశ్వర్, పుప్పల వెంకటేష్, ఊదరి నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా భగవాన్ నామ పాదయాత్ర

తుర్కపల్లి, ప్రభాతవార్త :



శ్రీపాండురంగ ఆశ్రమంలో 92 ఆశాడి ఉత్సవాల సందర్భంగా శనివారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలో గల రామ్‌శెట్టిపల్లిలోని శ్రీబావానందమఠం నుండి శ్రీపాండురంగ ఆశ్రమం వరకు భగవాన్ నామ పాదయాత్రను దర్శనం శర్మ ప్రారంభించారు. ఈ పాదయాత్రలో సుమారు 200 మంది భక్తులు హరే రామ నామ జపంతో కొండాపూర్, కాశిరెడ్డిపల్లి, దామరకుంట నుండి శ్రీపాండురంగ ఆశ్రమం వరకు భజన కార్యక్రమాలతో పాదయాత్రను దిగ్విజయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రతి సంవత్సరం ఆశాడి ఉత్సవాల్లో భాగంగా భగవాన్ నామ పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 24 నుండి 30వ తేదీ వరకు శ్రీపాండురంగ ఆశ్రమంలో 92వ ఆశాడి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు, యాదాద్రి భువనగిరి జిల్లా, సిద్దిపేట, నల్లగొండ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ పాండురంగా ఆశ్రమ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షులు తలారి అశోక్ జన్మదిన కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి మీడియా కో.ఆర్డినేటర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్‌గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు కోట కోట సురేష్, బండారి శ్రీను, సోషల్ మీడియా కో.ఆర్డినేటర్, ధగడ్ రమేష్, పూలపల్లి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## గంగాపురంలో ఇంటింటికి బిజేపీ ప్రచారం

గుండాల, ప్రభాతవార్త :



మండలంలోని గంగాపూర్ గ్రామంలో నరేంద్రమోడీ తొమ్మిది సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి గుండాల మండల అధ్యక్షులు మరాఠి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్, బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పదాల శ్రీనివాస్ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు జక్కిటి మదన్ మోహన్‌రెడ్డి, జనరల్ సెక్రటరి రమేష్, మండల ఉపాధ్యక్షులు ఎర్రబోరు నర్సింహా, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసిన రాజుగౌడ్

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బిజేపీ జిల్లా అధికార ప్రతినిధి దొంకెన రాజుగౌడ్ శనివారం నోట్ పుస్తకాలను, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. విద్యార్థులు బాగా చదువుకుని మంచి పేరును తీసుకురావాలని అన్నారు. నేను కూడా తుర్కపల్లి ఉన్నత పాఠశాలలో చదువుకుని నాకు ఉన్నంతలో విద్యార్థులకు సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని, మీకు కూడా భవిష్యత్తులో పేద విద్యార్థులకు సహాయం అందించాలని కోరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 10వ తరగతిలో తుర్కపల్లి మండలం మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.10వేలు బహుమతిని అందజేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిజేపీ మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణగౌడ్, ఎలుగల భాను, కందుకూరి వేణు, ఆకుల భాను, సోమల రాము, పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోండి

భువనగిరి, ప్రభాతవార్త :

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకుని శనివారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జీ కే.మురళీమోహన్, స్థానిక భువనగిరి పట్టణంలోని సాయి కృప డిగ్రీ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ .. మాదకద్రవ్యాలను ఎవ్వరూ సేవించరాదని, దానికి అలవాటు పడినట్లయితే జీవితం అంధకారమవుతుందని, దినికి యువత అలవాటు పడి తమ భవిష్యత్తును వారే కాలరాసుకుంటున్నారని, ఎన్.డీ.పి.ఎస్ చట్టాలు కఠినంగా ఉన్నాయని, శిక్షలు తప్పవని తెలిపి, ఆడపిల్లలపై ఎవ్వరూ అకృత్యాలకు పాల్పడవద్దని, సాంకేతికత విద్యర్జనకు ఉపయోగపడాలి కానీ చెడుకై ఉపయోగించరాదని తెలిపి, న్యాయ సేవ అధికార సంస్థ చట్టాల ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలను విషదీకరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్, సాయి కృప డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహించాలి

త్రిపురారం, జూన్ 24 (ప్రభాతవార్త)



గ్రామీణ ప్రాంతాల్లో ఔత్సాహికులైన క్రీడాకారులను ప్రోత్సాహించి వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు క్రీడలు దోహదం చేస్తాయని ఎస్ఐ గుండు శోభన్‌బాబు అన్నారు. మండలంలోని అంజనపల్లి గ్రామంలో ఫ్రెండ్స్ యూత్‌క్లబ్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను సర్పంచ్ వీరయ్యతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహం సంబంధాలతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. అది గమనించి క్రీడాకారులు జయపజయాలను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తితో వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జెల ధర్మారెడ్డి, రేపూరి ఏడుకొండలు, ఎల్లయ్య, సైదులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలను అదుకోవాలి: నారి ఐలయ్య

మిర్యాలగూడ రూరల్, జూన్ 24 (ప్రభాతవార్త)



ఉపాధి పనిలో గుండెపోటుకు గురై మృతి చెందిన జోజి కుటుంబానికి ప్రభుత్వం రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి అదుకోవాలని వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని తుంగపాడ్ గ్రామంలో జోజి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో షామియానాలు, తాగునీరు లాంటి సౌకర్యాలు కల్పించని కారణంగా కార్మికులు వడదెబ్బకు గురై పిట్టల్లా రాలిపోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబాని అదుకొని పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీ రూ.272 వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్‌బాబు, పిల్లుట్ల సైదులు, అప్పయ్య, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జాఫర్ మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి, జూన్ 24 (ప్రభాతవార్త)



నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన ఎస్‌కె.జాఫర్ అనారోగ్యంతో మృతి చెందగా శనివారం మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ఆయన పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబానికి రూ.10,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆయన వెంట నాయకులు పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు నివాళులు అర్పించారు.

# జాఫర్ మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు

నార్కట్‌పల్లి, జూన్ 24 (ప్రభాతవార్త)



నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కా మ్రేడ్ జాఫర్ మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు అన్నారు.శనివారం జాఫర్ మృతదేహానికి పార్టీ నాయకులతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలిపి వారిని ఓదార్చారు.పార్టీకి ఎంతో కాలంగా సేవలందించిన జాఫర్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి గౌడ్, మాజీ కార్యదర్శి గాలి నర్సింహ్మ, సిఐటియు నాయకులు చింతపల్లి బయ్యన్న, టౌన్ కార్యదర్శి ఆమనగంటి ఐలయ్య, మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్, దండు రవి, మంద గోపాల్, మహమూద్ అలీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వాసవిక్లబ్ అధ్వర్యంలో పేదలకు బియ్యం, కిరాణం పంపిణీ

మిర్యాలగూడ క్రైం, జూన్ 24 (ప్రభాతవార్త)

వాసవిక్లబ్ రీజియన్ 8 పరిధిలో ఉన్న 5క్లబ్‌లు డాన్ టూ డేస్క్ ప్రోగ్రాం సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఉదయాస్తమాన సేవ కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వైశ్యరత్న సుంకు చంద్రశేఖర్‌గుప్త, అతిథులుగా సిల్వర్ ఒరుగంటి పరమేష్, తెలంగాణ రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ప్రముఖ పారిశ్రామికవేత్త కర్నాటి రమేష్ హాజరయ్యారు. స్థానిక రైతుబజార్ డైమాండ్ వద్ద అతిథులకు రీజియన్ చైర్మన్ మాశెట్టి శ్రీనివాస్‌డైమాండ్ గీతల అధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అమ్మవారి జ్యోతి ప్రజ్వాలన చేసిన అనంతరం నిరుపేద ఐదు కుటుంబాలకు రైస్ బ్యాగ్‌లతో పాటు కిరాణం సామాను కిట్టు అందజేశారు. పేద మహిళలకు 40 చీరలు పంపిణీ చేశారు. మిర్యాలగూడ మండలం కొత్తూరు, జాలుబాయితండా, ఇందిరమ్మకాలనీ, సుందర్‌నగర్, బంగారుగడ్డ ఐదు నిరుపేద కుటుంబాలకు వాటర్ ట్యాంక్‌లు అందజేశారు. మాజీ సైనికుడు సమీర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్‌ఇసి మందారాలకు శ్రీనివాస్ ఐపిసిలు మిట్టపల్లి విజయభాస్కర్‌రావు, మిరియాల శత్రయ్య, డిస్ట్రిక్ కోఆర్డినేటర్లు



మిట్టపల్లి సంధ్యారాణి, రేపాల శ్రీనివాస్,సామా శ్రీనివాస్, రేపాల వేదశ్రీ, వనిత, ప్రెసిడెంట్ సంతోష్, డైమండ్ క్లబ్ ప్రెసిడెంట్ రామకృష్ణ, కర్నాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు ఆటవస్తువుల పంపిణీ

నార్కట్‌పల్లి, జూన్ 24 (ప్రభాతవార్త)

రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన తన కుమారుడు రేగట్టె దినేష్ రెడ్డి జయంతి సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి శనివారం చెర్వుగట్టు ప్రాథమిక పాఠశాలలో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు అందజేశారు.చిన్నారుల నవ్వులలో తన కుమారుని చూసుకుంటున్నానని ఆయన భావోద్వేగానికి గురయ్యారు.దినేష్ జయంతి సందర్భంగా చిన్నారులకు ఆట వస్తువులు, కంపాక్స్ బాక్సులు, పెన్సిళ్ళు, పెన్నులు అందజేశారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్గ బాలకృష్ణ, ఉపసర్పంచ్ దోనాల శంకర్ రెడ్డి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు వార్డు సభ్యులు చొల్లేటి జ్ఞానేశ్వర్ చారి, కోక శోభ సంజీవ, రేగట్టె మహేందర్ రెడ్డి, దేవస్థాన మాజీ ధర్మకర్త వంపు శివ, దాసోజు కోటి, బండమీది లింగస్వామి, కంకల సతీష్ (గబ్బర్), బద్దుల



శంకర్, మేడి శంకర్, మేడి రామలింగయ్య, గాదె నర్సింహ్మ, గ్రామ యువత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపేందర్‌ను పరామర్శించిన సత్తయ్య


నార్కట్‌పల్లి, జూన్ 24 (ప్రభాతవార్త)



నార్కట్‌పల్లికి చెందిన సురభి ఉపేందర్ ఇటీవలి బైక్ పై నుండి పడి గాయాల పాలై స్థానిక కామినేని ఆస్పత్రిలో శస్త్రచికిత్స చేయించుకుని వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ శనివారం పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సైదులు

మిర్యాలగూడ రూరల్, జూన్ 24 (ప్రభాతవార్త)



తెలుగునాడు విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మిర్యాలగూడ మండలంలోని తుంగపాడ్ గ్రామానికి చెందిన మచ్చ సైదులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవీందర్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మచ్చ సైదులు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పట్ల నిరంతరం పోరాడతానని, అందకు గుర్తింపుగానే తనను తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ విద్యార్థి విభాగం సమావేశంలో ఈ మేరకు తన నియామకం జరిగిందని, అందకు సహకరించిన పార్టీ కేంద్రకమిటీ క్రమశిక్షణ సంఘం సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సమాజ సేవలో తాము సైతం..బుసిరెడ్డి ఫౌండేషన్

త్రిపురారం, జూన్ 24 (ప్రభాతవార్త)

మానవసేవే మాధవ సేవగా భావించి నిరుపేద అభ్యులకు అపన్నహస్తం అందించడంలో మేము సైతం అంటూ బుసిరెడ్డి ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఫౌండేషన్ నియోజకవర్గ సమన్వయకర్త మండల లింగయ్య అన్నారు. మండలంలోని బొర్రాయిపాలెంలో శనివారం మృతి చెందిన మొండికత్తి సిద్దయ్య అంత్యక్రియలకు హాజరైన బంధుమిత్రులకు ఫౌండేషన్ భోజనం సౌకర్యం కల్పించారు.



## టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా దొమ్మాటి సైదులు



**నకిరేకల్, జూన్ 24 (ప్రభాతవార్త) :** తెలంగాణ టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నకిరేకల్‌కు చెందిన దొమ్మాటి సైదులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టిఆర్ భవన్‌లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు శనివారం ఆయన విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తనను నియమించిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నియామానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కసాని జ్ఞానేశ్వర్, బిసి సెల్ అధ్యక్షుడు సతీష్, భువనగిరి పార్లమెంట్ అధ్యక్షుడు కృష్ణమాచారి, నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి నూకల శ్రీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## రూ. లక్ష రుణామాఫిని ఒకే విడతలో అమలు చెయ్యాలి: సీపీఎం



**పెన్‌పహాడ్, జూన్ 24, (ప్రభాతవార్త):** బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిపెస్టో లో ప్రకటించిన రూ. లక్ష రుణమాఫిని ఒకే విడతలో అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వం నేటికి రుణమాపి చేయకపోవడంతో వడ్డీలు పెరిగి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ కాకపోవడంతో రైతాంగానికి కొత్తగా రుణాలు బ్యాంకులు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం 2018 లో రైతులకు రూ. లక్ష వరకు రుణమాపి చేస్తున్నట్లు ప్రకటించిందని ఈ రుణమాఫీని 4 వార్షిక విడతల్లో మాఫీ చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించారని తెలిపారు. 2014 ఏప్రిల్ ఒకటి నుండి 2018 డిసెంబర్ 11 మధ్య రుణం పొందిన వారికి రూ.21,557 కోట్లు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. మొదటి విడత 25 వేల లోపు రుణం 5.83 లక్షల మంది రైతులకు 1,198 కోట్లు ఇచ్చి ఒకే విడత రుణమాఫీ చేయడంతో పాటు మిగిలిన రుణం నాలుగో విడతలు మాఫీ చేయబోతున్నట్లు ప్రకటించారని గుర్తు చేశారు. 50 వేల లోపు రుణాలు ప్రభుత్వ నిధులు జమ చేసిందని 2018/19 నుండి 2023/24 వరకు బడ్జెట్‌లో గాని రివైజ్డ్ చేసిన బడ్జెట్‌తో సహా రూ. 16,261 ఓట్లు కేటాయించిందన్నారు. ప్రభుత్వం చెప్పిన ఐదవ విడత రెండువేల 23/24 తో ముగిసిపోతుందని గుర్తు చేశారు. ఇప్పటివరకు ఉన్న రైతుల రుణమాపీ బాకీకి ఒకే విడతగా ప్రభుత్వం విడుదల చేసి రైతులను రుణముక్తిని చేయాలని కోరారు. ప్రస్తుతం బ్యాంకులో రైతులకు రుణాలు ఇవ్వడం లేదన్నారు. వారి రుణాలను తిరగరాసి బుక్ అడ్జస్మెంట్ చేస్తున్నారని తెలిపారు. రైతులు వారి అంచనా ప్రకారం 20 వేల కోట్ల అధిక వడ్డీలకు ప్రైవేట్ రుణాలు తెచ్చి వ్యవసాయలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మాపీలో మొత్తం 40.66 లక్షల మంది రైతులు రూ.21,557 కోట్లు బాకీ ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. ఇప్పటికైనా రుణమాపీని ఒకేసారి చెయ్యాలని కోరారు.

### పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో పాల్గొన్న దైద

**నకిరేకల్, జూన్ 24 (ప్రభాతవార్త) :**



పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా కేతేపల్లి మండలం కొప్పోలు నుంచి భీమారం వరకు సాగిన పాదయాత్రలో సిఎల్పి నాయకుడు భట్టి విక్రమార్కతో పాటు పాదయాత్రలో పాల్గొన్నట్లు కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ బోళ్ళ వెంకటరెడ్డి, ఎంపిపి పెరుమాళ్ళ శేఖర్, గార్లపాటి రవీందర్‌రెడ్డి, కంపసాటి శ్రీనివాస్, గాజుల సుకన్య,శ్రీనివాస్, యూసుఫ్, మజీద్, రాజశేఖర్, మహేష్, సతీష్, దేవిక, చాణిక్య, ప్రభు, మహేష్, సాయి, వెంకటేష్, శ్రవణ్ తదితరులు ఉన్నారు.

## ఇంటింటికి బిజెపి కార్యక్రమం

**నకిరేకల్, జూన్ 24 (ప్రభాతవార్త) :**



ప్రధాన మంత్రి నరేంద్ర మోడి 9 సంవత్సరాల పరిపాలన సందర్భంగా తలపెట్టిన మహజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించినట్లు బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు ఐతగోని అనిత, పట్టణ అధ్యక్షులు పల్లశ్రీనుగౌడ్ తెలిపారు. ఇంటింటికి వెళ్ళి బిజెపి ప్రభుత్వ పథకాల అభివృద్ధిని వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలడుగు నగేష్, గుర్రం నాగచంద్రు, శ్యామ్, చంద్రమోహన్, జాని, రమేష్, కాటమయ్య తదితరులు ఉన్నారు.

## సల్కునూరు ప్రాథమిక ఆరోగ్యఉపకేంద్రం నిర్మాణ పనులకు శంకుస్థాపన

**వేములపల్లి జూన్ 23 (ప్రభాతవార్త)** అందుబాటులో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని సల్కునూరు గ్రామపంచాయితీ సర్పంచ్ అంకెపాకరాజు, ఎంపిటిసి గడ్డం రాములమ్మవెంకన్నయాదవ్ అన్నారు. శుక్రవారం వేములపల్లి మండల ం సల్కునూరు గ్రామంలోరూ.20లక్షల వ్యయంతో నూతనంగా నిర్మాణం చేయనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం పనులకు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి అసిస్టెంట్ ఇంజనీరింగ్‌చిల్లంచర్ల ఆదినారాయణ, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అంకెపాక జనార్ధన్‌లతోపాటు గ్రామపంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీసి గురుకులంలో డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**నాగార్జునసాగర్, జూన్ 24, (ప్రభాతవార్త) :** నాగార్జున సాగర్ బీసి గురుకుల డిగ్రీ కళాశాలలో బిఎ, బికాం, బిఎస్సీ విభాగాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ రవీంద్రచారి తెలిపారు. ఖాళీగా ఉన్న సీట్ల కోసం విద్యార్థులు దోస్త్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని 26జూన్ నుంచి ఏడు జులై వరకు దరఖాస్తులను సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అండ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు అవకతవకలపై విచారణ జరిపించాలి

**గుర్రంపోడ్, జూన్24, (ప్రభాతవార్త):**



గుర్రంపోడ్ మండలంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ధాన్యం కొనుగోళ్లలో తరుగు పేరుతో ఒక్కో రైతు నుండి క్వింటాకు 15 కేజీల వరకు కటింగ్ చేసి నకిలీ రైతులను సృష్టించి కట్ చేసిన డబ్బులు వారి ఖాతాలలో జమ చేశారని ఈ విధంగా సుమారు రెండు కోట్ల రూపాయలు స్కామ్ జరిగినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కొత్తగా పట్టాదార్ పాస్‌బుక్ వచ్చిన వారు రైతుబంధు పథకంకి దరఖాస్తులు



**కేతేపల్లి, జూన్24, (ప్రభాతవార్త):** రైతు బంధు వానాకాలం 2023 మండలంలోని రైతు సోదరులకు ముఖ్య సమాచారం జూన్ 18, 2023 వరకు కొత్తగా భూమి పట్టాదార్ పాస్ పుస్తకాలు వచ్చి ఇప్పటి వరకు రైతు బంధు పథకం ద్వారా లబ్ది పొందని రైతులు తమ యొక్క రైతు బంధు వివరాలు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు ఇవ్వగలరు. ఇప్పటి వరకు రైతుబంధు లబ్ది పొందుతున్న రైతుల మరల వివరాలు ఇవ్వవలసిన అవసరం లేదు. దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేది 02, జులై2023 దరఖాస్తు చేసుకునే కొత్తగా పాసుబుక్ వచ్చిన రైతులు భూమి పాస్‌బుక్ జీరాక్స్ కాపీ, ఆధార్‌కార్డు జీరాక్స్ కాపీ మరియు బ్యాంక్ అకౌంట్ జీరాక్స్ కాపీ ఇవ్వగలరని వ్యవసాయ శాఖ ఏ.ఓ. బి. పురుషోత్తమ్ తెలిపారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా షేపూరి రవీందర్ ఎన్నిక

**కేతేపల్లి, జూన్24, (ప్రభాతవార్త):** కేతేపల్లి మండలం భారతీయ జనతా పార్టీ తరుపున జిల్లా ఉప అధ్యక్షురాలు ఐతగోని అనిత, మండల అధ్యక్షులు రాచకొండ గోపి, జనరల్ సెక్రటరీ పిట్టల వెంకట్, బెజవాడ సతీష్, చెరుకు రోషయ్య, నర్సింహాచారి, జటంగి రాంచంద్రయ్య, కూరెళ్లి వెంకటేశ్వర్లు, వివిధ మోర్చా అధ్యక్షులు హర్షం వ్యక్తం చేశారు.

# వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ సమాజ సేవలు అభినందనీయం

## -- డాన్ టు డాస్క్ కార్యక్రమం ద్వారా పలువురికి చేయూత

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

సమాజ సేవలో ప్రతినిత్యం ముందుండి సేవలు అందించడంలో వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ సభ్యుల సేవలు అభినందనీయం. వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ముందుంజలో ఉంటారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట పట్టణంలోని వాసవి మాత ఆలయ ప్రాంగణంలో వాసవి క్లబ్ రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు శనివారం డాన్ టు టాస్క్ కార్యక్రమంలో భాగంగా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వాసవి క్లబ్ అధ్యక్షులు రావికంటి నీలకంఠం తెలిపారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని ఒక గ్రామానికి చెందిన కౌలు రైతుకు నాలుగు ఎకరాలకు సరిపడా పత్తి మందులను అందించి వారిని సన్మానించారు. అలాగే రక్షక మిత్ర కార్యక్రమంలో భాగంగా దేశానికి సేవ చేస్తున్న ఒక సైనికుడికి జమ్మికుంట పట్టణ సిఐ బి. రమేష్ కు వాసవి క్లబ్ తరపున ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ప్రజాహితం కార్యక్రమంలో భాగంగా



స్థానిక వాసవి కన్యకా పరేశ్వరి మాత ఆలయంలో దాతలు బచ్చు వీర లింగం అండ్ బ్రదర్స్, పబ్బతి రాజగోపాల్ అండ్ బ్రదర్స్ సహకారంతో రెండు సిమెంటు బెంచీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ పన్నులకు వితరణ కార్యక్రమంలో భాగంగా 10 మంది నిరుపేద మహిళలకు, పురుషులకు బట్టలను పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆర్యవైశ్య నేస్తం కార్యక్రమంలో భాగంగా ఒక నిరుపేద వైశ్య కుటుంబానికి ఒక నెలకు సరిపడా 25 కేజీల బియ్యం కిరాణం సామాను అందించారు. అనంతరం వాసవి క్లబ్ జమ్మికుంట మండల అధ్యక్షులు రావికంటి నీలకంఠం మాట్లాడుతూ... వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ద్వారా ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అందులో భాగంగానే శనివారం ఎంపిక చేసిన కొన్ని కుటుంబాలకు నిత్యవసర వస్తువులు మరికొంత మంది వీధి వ్యాపారులకు గొడుగులు అందించామని, ప్రజా సేవలో అందించడం చాలా సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమాలు విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్క వాసవియన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లపుశెట్టి శ్రీనివాస్ గుప్తా, చకిలం రాజేశ్వర్ రావు, రీజనల్ చైర్మన్ రాజా భాస్కర్, జోనల్ చైర్మన్ గంప సురేందర్, జిల్లా ప్రతినిధులు గందె ప్రవీణ్, వ్యాంసాని రమేష్, అధ్యక్షులు రావికంటి నీలకంఠం, కార్యదర్శి అయితు రమేష్, ఇల్లందకుంట మండల వాసవి క్లబ్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటకు చేరుకున్న భట్టి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర

ప్రభాతవార్త, సూర్యాపేట



కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్ష నాయకుడు మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర శనివారం రాత్రి సూర్యాపేట పట్టణానికి చేరుకుంది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఆయన చేపట్టిన యాత్రకు వెదిరెవారిగూడెం వద్ద ఘన స్వాగతం పలికారు. బోనాలు, కోలాటాల ప్రదర్శన నిర్వహిస్తూ స్వాగతించారు. అదే విధంగా టిపిసిసి ప్రచార కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భట్టికి స్వాగతం పలికారు. 25, 26 తేదీలలో సూర్యాపేట నియోజకవర్గంలో పలు గ్రామాల్లోని ఈ యాత్ర కొనసాగనుంది. యాత్ర విజయవంతానికి పార్టీ శ్రేణులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు భట్టి విక్రమార్క ఈ యాత్రను చేపట్టారు. ఆయనకు స్వాగతం పలికిన వారిలో డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, నాయకులు కొప్పుల వేణారెడ్డి, గోపాల్‌రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బైరు శైలేందర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



# ఆన్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌కు విశేష స్పందన

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లిలోని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌కు విశేష స్పందన లభించింది. కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగ మేళాను జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. సుమారు 250 ఉద్యోగ అవకాశాలుకల్పించే విధంగా శనివారం నిర్వహించిన కార్యక్రమానికి చక్కని స్పందన వచ్చింది. ఈ ప్రక్రియలో ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాల 2019 నుంచి 2023 వరకు బిటెక్, ఎంబిఎ పాసైన విద్యార్థులు సుమారు 350 మంది పాల్గొన్నారు. ఉద్యోగ మేళాలో 25కు పైగా బహుళ జాతీయ కంపెనీలు పాల్గొని వివిధ రకాల, కంప్యూటర్ కోడింగ్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్, ఆప్టిట్యూడ్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, మౌళిక పరీక్ష హెచ్ఆర్ ఇంటర్వ్యూ దద్వారా



ఉద్యోగ ఎంపికలు నిర్వహించారు. ఈ ప్రక్రియలో ఎంపికైన విద్యార్థులు వెంతనే తమ కంపెనీలో ఉద్యోగంలో చేరవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతి సంవత్సరం ఇదే విధంగా ప్లేస్మెంట్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు, తమ కళాశాలలో చదువుతున్న ప్రతీ ఒక్క విద్యార్థి ఉద్యోగం పొందే విధంగా విద్యార్థులను ఇండస్ట్రీయల్ విజిట్స్, వర్క్‌షాప్స్, సెమినార్స్, ఫీల్డ్‌ట్రిప్‌తోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, సాఫ్ట్‌స్కిల్స్ పెంపొందించే విధంగా కార్య క్రమాల కార్యచరణ చేస్తూ వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేష్, ఎవో సురేష్, హెచ్ఆర్ రిక్రూ ట్మెంట్ కో ఆర్డినేటర్ చందర్, నరేందర్, విభాగాధిపతులు డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ నటరాజన్, డాక్టర్ కౌశల్య, స్వాతి, ప్రభాకర్, ఆంజనేయులు, మెనేజ్మెంట్ రిప్రజంటేటీవ్ రాజిరెడ్డి, డాక్టర్ శ్రీధర్, రాంమోహన్ రెడ్డి, చొప్పరి వంశీ, వంశీక్రిష్ణ తదితరులున్నారు.

# ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం అందించిన జడ్పిటిసి బొద్దుల

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బండారి కుంటకు చెందిన మేకల రాములు అయిలమ్మల కూతురు రజిత వివాహానికి ఆర్థిక సహాయం అందించాలని స్థానిక నాయకులు కెసిఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా, వెంటనే ఆయన స్పందించారు. కెసిఆర్ సేవా దళం నాయకుల ద్వారా ఆర్థిక సహాయంతోపాటు చీరను శనివారం అందజేశారు. అడిగిన వెంటనే స్పందించి సహాయం అందించినందుకు జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌కు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కెసిఆర్ సేవా దళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దండె వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు బింగి రాజు, ప్రధానకార్యదర్శి చాతళ్ల కాంతయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు షేక్ షకీల్, జిల్లా నాయకులు తదితరులున్నారు.

# క్లాత్ బ్యాగుల పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని పెంచికల్‌పేట గ్రామంలో గ్రామ ప్రజలకు స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమంలో భాగంగా క్లాత్ సంచులను శనివారం పంపిణీ చేశారు. సింగరేణి యాజమాన్యం పరిసర ప్రభావిత గ్రామాల ప్రజల అభ్యున్నతి కోసం ఎప్పుడూ తోడ్పడుతుందని, పర్యావరణ హితమైన బట్ట సంచులనే వాడాలని స్వచ్ఛతా పక్వాడా కన్వీనర్, డిజిఎం ఐఇ బిటి. మురళీ క్రిష్ణ అన్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, పెంచికల్‌పేట సర్పంచ్ వెంకటేష్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి. రాజేంద్ర ప్రసాద్, అఫిషియేటింగ్ సీనియర్ సెక్యూరిటీ అధికారి వెంకట మోహన్, పర్యావరణ అధికారి సురేష్‌బాబు, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, పెంచికల్‌పేట గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.

అనారోగ్యంతో బాధ పడుతూ సిఎంఆర్‌ఎఫ్‌కు పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా దరఖాస్తు చేసుకున్న ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన కనవేన రాజయ్యకు 12వేల రూపాయల, గుమ్మడి మమతకు 12వేల రూపాయల, కూరాకుల లక్ష్మికి 10వేల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరు అయ్యాయి. జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు మాజీ ఎంపిపి, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు అత్తె చంద్రమౌళి శనివారం లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి ఒద్ది తిరుమల తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు మాదాసి రమేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బర్ల కుమార్, వార్డు సభ్యులు స్వరూప సారయ్య, కూరాకుల సంపత్, కనవేన పోచాలు, ఆరె సంజీవ్, కురాకుల శంకర్ తదితరులున్నారు.



# కౌశిక్ రెడ్డి క్షమాపణలు చెప్పకుంటే ఎక్కడికక్కడే అడ్డగిస్తాం

మల్యాల, ప్రభాత వార్త:

ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజ్ సామాజిక వర్గాన్ని కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని వెంటనే భేషరతుగా క్షమాపణలు చెప్పాలని లేకుంటే కౌశిక్ రెడ్డి ఎక్కడికి వెళ్ళినా అక్కడ అడ్డగిస్తామని మల్యాల మండలం ముదిరాజ్ సంఘం నాయకులు హెచ్చరించారు. ఈ మేరకు శనివారం రోజు మల్యాల బ్లాక్ చౌరస్తా వద్ద కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.... ముదిరాజ్ లను కించపరిచిన కౌశిక్ రెడ్డికి పదవిలో కొనసాగే హక్కు లేదని, వెంటనే రాజీనామా చేయాలని, పార్టీ అధిష్టానం సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేపా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వద్ద నర్సయ్య, మండల యూత్ అధ్యక్షులు కోయిల శ్రీనివాస్, నాయకులు కొంక ముత్యం, గంగాధర రాజేశం, పిట్టల సత్యం, రవీందర్, గణేష్, గంగాధర్, నీలం రవి, కోయిల మల్లేశం, నర్సయ్య, గంగాధర్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు సొంతింటి కల గృహలక్ష్మీ

### సొంత జాగా ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి సాయం

### ఉమ్మడి జిల్లాలో 36వేల మందికి లబ్ధి



ప్రభాతవార్త -నల్లగొండ : సొంతిల్లు ప్రతి ఒక్కరి జీవితాశయం..ఆర్థికంగా ఉన్నవారు కలను నెరవేర్చుకుంటారు..పేద, బడుగు, బలహీనవర్గాల వారికి భారమయ్యే పని..ఈనేపథ్యంలో నిరుపేదల ఆకాంక్షను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టగా..ఇంకా చాలామందికి లబ్ధి చేకూరలేదు. కొన్ని చోట్ల మాత్రమే నిర్మాణాలు పూర్తయ్యాయి. కొందరికి కేటాయించారు. మరికొందరు ఎదురుచూస్తున్నారు. నిర్మాణాల్లో ఆలస్యం, మౌలిక వసతులు కల్పించాల్సి రావడం, కాంట్రాక్టర్లు ఆసక్తి చూపకపోవడం లాంటి కారణాలతో ప్రభుత్వం మరో పథకం అమల్లోకి తీసుకొచ్చింది. సొంత జాగా ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి 'గృహలక్ష్మీ' పేరిట రూ.3లక్షల సాయం అందించనుంది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేసింది. నియోజకవర్గానికి 3వేల ఇళ్లను మంజూరు చేయనుంది. వచ్చేనెల నుంచి ప్రారంభం కానున్న ఈపథకంతో జిల్లాలో పలువురికి సొంతింటి కల నెరవేరనుంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ పేరిట ఇంటి నిర్మాణానికి నిధులు కేటాయించింది. ఈపథకం పక్కదారి పట్టిందని ఆరోపణలొచ్చాయి. 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం స్వయంగా ఇళ్లు నిర్మించి పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈమేరకు ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో, ఆతర్వాత పట్టణ ప్రాంతాల్లో మంజూరు చేసింది. పంచాయితీ రాజ్‌శాఖ ద్వారా నిర్మిస్తున్నారు.

**మూడు విడతలుగా సాయం..**

లబ్ధిదారులకు మూడు విడతలుగా సాయం అందనుంది. ప్రతి అసెంబ్లీ నియోజవర్గానికి 3వేల ఇళ్లను మంజూరు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఈలెక్క ఉమ్మడి జిల్లాకు సుమారు 36వేల ఇళ్లు మంజూరు కానున్నాయి. ఆయా ఎంఎల్ఎలు ఈమండలాలను పరిగణనలోకి తీసుకునే అవకాశముంది. గృహలక్ష్మీ పథకం కింద ఇళ్లు మంజూరయ్యే లబ్ధిదారుడు తిరిగి డబ్బు చెల్లించనవసరం లేదు. ఒక్కో ఇంటికి ప్రభుత్వం రూ.3లక్షల మొత్తాన్ని మంజూరు చేస్తుంది. మూడు విడతల్లో అందిస్తారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



మఠంపల్లి జూన్ 24 ప్రభాతవార్త :ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తుంగతుర్తికి బస్సులు ఏవి?

### ఒక్కటే బస్సు నాలుగు ట్రిప్పులు కొడుతున్న వైనం

### విజ్ఞప్తులు చేసిన పట్టించుకోని ఆర్టీసి అధికారులు

### ఆందోళనలో ప్రయాణికులు ఉద్యోగులు




తుంగతుర్తి 24 ప్రభాతవార్త : ఆర్టీసి మనది మనందరిది ప్రయాణికులను గమ్య స్థానానికి చేర్చుటయే మా లక్ష్యం అంటూ చెబుతున్న ఆర్టీసి అధికారులు ఆచరణలో మాత్రం శూన్యం. నియోజకవర్గ కేంద్రమైన తుంగతుర్తికి బస్సు నడపడంలో ఆర్టీసి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. దీంతో ప్రయాణికులు నానా అగచాట్లు పడుతూ ఆటోలలో తుంగతుర్తికి చేరుకుంటున్నారు. సూర్యాపేట నుండి తుంగతుర్తికి నిత్యం విద్య, వైద్యం, కోర్టు, విద్యుత్ శక్తి ఉద్యోగులతో పాటు ఇతర ఉద్యోగులు నిత్యం ప్రయాణం చేస్తుంటారు. ఆర్టీసి అధికారులు తుంగతుర్తికి పోవడానికి ఉదయం 8 గంటల బస్సు తర్వాత మళ్లీ 12 గంటలకు బస్సు ఉండడంతో 8 గంటల బస్సు వెళ్లిపోతే తుంగతుర్తికి పోవడానికి చుక్కలు చూడాల్సిందే. జనగాం బస్సు ఎక్కి అర్వపల్లిలో దిగి ఆటో నిండే వరకు వేచి కష్టపడి తుంగతుర్తికి రావాల్సిందే. ఉదయం 8 గంటల తర్వాత 9 గంటలకు గాని 10 గంటలకు గాని తుంగతుర్తికి మరొక బస్సు వేయాలని ప్రయాణికులు కోరుతున్న ఆర్టీసి అధికారులు కనికరించడం లేదు. కొన్ని రోజులు 9 గంటలకు బస్సు నడిపి రద్దు చేశారు. ఆ ఒక్క బస్సు తుంగతుర్తికి నాలుగు ట్రిప్పులు కొడుతుంది. తుంగతుర్తికి వెళ్తున్న బస్సులకు సరైన కలెక్షన్ రావడం లేదనే సాకుతో బస్సులను రద్దు చేస్తున్నారు. అడపా దడపా మానాపురం-తుంగతుర్తి, కోదూరు-తుంగతుర్తి బస్సులను నడిపిస్తున్నారు. మండలంలో మారుమూల గ్రామాలను కలుపుతూ వెంపటి-గొట్టిపర్తి-హనుమకొండతో పాటు తుంగతుర్తి రావులపల్లి హనుమకొండ, తుంగతుర్తి-నంగెం-నూతనకల్, సూర్యాపేట-తుంగతుర్తి-తొర్రూరు, సూర్యాపేట-తుంగతుర్తి కోదూరు తదితర గ్రామాలకు బస్సు సౌకర్యం ఉండేది. అధికారులు మాత్రం అన్ని బస్సులను రద్దు చేశారు. గతంలో నైట్ హాల్ట్ బస్సులు ఉండేవి అవి కూడా రద్దు చేశారు. దీంతో ప్రయాణికులు తప్పని పరిస్థితిలో ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఉదయం వచ్చిన బస్సు మళ్లీ వస్తుందో రాదో అనే గ్యారంటీ లేదు. దీంతో ప్రజల్లో ఆర్టీసి నమ్మకాన్ని కోల్పోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రయాణికుల ఇబ్బందులను గమనించి క్షేత్రస్థాయిలో సర్వే చేసి బస్సులను పునరుద్ధరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## రైతుబంధుకు రూ. 317.28 కోట్లు విడుదల

ప్రభాతవార్త, సూర్యాపేట



2023-24 వానాకాలం సీజన్‌కు గాను రైతులకు రైతుబంధు కింద పెట్టుబడి సాయం ఈ నెల 26 నుండి రైతులకు అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. జిల్లాలో ఈ పథకం కింద 2,89,172 మంది రైతులకు రూ. 317.28 కోట్లు నిధులు ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు. 18 జూన్, 2023 వరకు జిల్లాలో కొత్తగా పాస్ పుస్తకాలు తీసుకున్న రైతులు, ధరణి ఆన్‌లైన్‌లో డిఎస్ అయిన వారు, ఒక్కసారి కూడా రైతుబంధుకు దరఖాస్తు చేసుకోని రైతులు వానాకాలం రైతుబంధు పథకానికి సంబంధించిన సంబంధిత ఏఈవోలకు దరఖాస్తులను అందజేయాలన్నారు. ఇంతకు ముందు రైతుబంధు లబ్ది పొందుతున్న వారు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. రైతుబంధులో సమస్యలు ఉత్పన్నమైతే మండల వ్యవసాయాధికారులను సంప్రదించాలన్నారు. కొత్తగా పాస్ పుస్తకాలను పొందిన రైతులు దరఖాస్తు, భూమి పాస్ బుక్ జిరాక్స్, డిఎస్ పేపర్, ఆధార్, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులను అందజేయాలన్నారు. సందేహాలుంటే ఆయా మండలాల వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలన్నారు.

# ప్రభుత్వ భూములలోగుడిసెలు తొలగింపు

### రెవిన్యూ, పోలీస్ అధికారుల పర్యవేక్షణలో తొలగించిన గుడిసెలు



నేరేడుచర్ల టౌన్ జూన్ 24 ప్రభాతవార్త : నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని ప్రభుత్వ భూమిలో నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో వేసుకున్న గుడిసెలను శనివారం ఉదయం రెవిన్యూ, పోలీస్, మున్సిపాల్టీ సిబ్బంది తొలగించారు. స్థానిక జాన్‌పాడ్ రోడ్డు, మిరా ్యలగూడ బైపాస్ రోడ్డులోని సర్వేనెం.243, 244 ప్రభుత్వ భూముల్లో మే 25న సుమారు 200మంది మహిళలు నిరుపే దల సంఘం ఆధ్వర ్యంలో రాత్రికి రా త్రే గుడిసెలు వేసుకొని ఆక్రమించుకున్నారు. ఈ ఆ క్రమణలకు ముందు నిరుపేదల సంఘం ఆధ్వర ్యంలో స్థానిక ప్రధాన కూడలి వద్ద నిరుపేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని సుమా రు 82 రోజులపాటు నిరసన కార్యక్రమాలు చేపట్టగా స ్పందన లేకపోవడంతో ప్రభుత్వ భూమి ఆక్రమించి గుడిసె లు వేశారు. తహసీల్దార్ సరిత ఆ క్రమణదారులకు గుడిసెలు తొలగించాలని చట్టరీత్యా నేరమని హెచ ్చరించారు. ఆ క్రమణదారులు అక్కడే నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస ్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు శనివారం ఉదయం నేరేడుచర్ల ఎస్ఐ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పాలకీడు, హుజూర్‌నగర్ ఎస్ఐలు లింగయ్య, వెంకటరెడ్డిలతోపాటు పోలీస్, రెవిన్యూ, ముని ్సపాల్టీ సిబ్బంది గుడిసెలను తొలగించారు. ముందస్తుగా 108 వాహనాని ్న ఏరా ్పటు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరిగితే తరలించేందుకు పోలీస్ వాహనాలను సిద్దంగా ఉంచారు. శుక్రవారం రాత్రి వర్షం కురియడంతో గుడిసెల్లో లేకపోవడంతో తొలగింపు ప్రక్రియ సులభతరమైంది. మున్సిపాల్టీ వాహనం లో సామాగ్రిని తరలించారు.

**ప్రత్యామ్నాయం చూపాలి...**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు**

నేరేడుచర్లలో గత ఆరు నెలలుగా ఇండ్ల స్థలాల కోసం ఉద ్యమిస్తూ ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న వారిని తొలగించారని, వీరికి ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. ఆయన శనివారం కూల్చివేసిన గుడిసెవాసులను పరామర్శించిన సందర్భంగా మాట్లా డుతూ పేద ప్రజలు ఇండ్లస్థలాల కోసం నెలల తరబడి నిరాహార దీక్షలు, ఉద్యమాలు చేపడుతున్నా ప్రజా ప్రతిని ధులు, ప్రభుత్వం పట్టి ంచుకోలేదని, గుడిసెలు వేసుకుంటే తొలగించారని వీరికి తక్షణమే ప్రత్యామ్నాయ స్థలం చూపించి ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేయాలని కోరారు.

**నిరుపేదల గుడిసెలు తొలగించడం అన్యాయం .....**

**బిఎస్‌పి జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్**

నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో ప్రభుత్వ భూమిలో వేసిన గుడిసెలను తొలగించడం అన్యాయమని బహుజన్ సమాజ్‌పార్టీ జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. ఆయన తొలగించిన గుడిసెల స్థలాన్ని సందర్శించిన సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదల ఇండ్ల స్థలాల కోసం బిఎస్‌పి చేస్తున్న పోరాటానికి బిఎస్‌పి మద్దతునిస్తుంద ని, వేసుకున్న గుడిసెలను రెవిన్యూ, పోలీస్, మున్సిపాల్టీ యంత్రాంగంతో తొలగించడం అనా ్యయమన్నారు.

